ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 28.03.2025 | సంపుటి : 11 సంచిక : 254 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరి

**భారత్.. అలాంటి వారికి ధర్మశాల కాదు : అమిత్ షా**

**ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు లోక్‌సభ ఆమోదం**



న్యూఢిల్లీ(జనంసాక్షి):ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు- 2025కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడారు.విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో మిగతా 2లో..

## రూ.10లక్షల కోట్లతో భారీగా రహదారుల విస్తరణ

**25వేల కి.మీల రోడ్లను నాలుగు లైన్లుగా మారుస్తాం**

**లోక్‌సభలో కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**



న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు మిగతా 2లో..



# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం

**జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తేలేదు**

**ఇది దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర : సీఎం రేవంత్**

- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లైనా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వాడీవేడీగా సమావేశాలు

హైదరాబాద్(జనంసాక్షి):

డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం మిగతా 2లో..

**స్టాలిన్ బుట్టలో సీఎం రేవంత్**
డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి 2లో

### వ్యక్తిగత కక్షలొద్దు

**కక్షసాధింపు లేకపోతే బీఆర్‌ఎస్ పథకాలు, ప్రాజెక్టులు ఎందుకు రద్దు చేశారు?: కేటీఆర్**

ఇక్కడ ఉప్పు - నిప్పులాగా కొట్లాడుతున్నా..చెన్నైలో సీఎంను గౌరవించానని వెల్లడి 2లో

### మేం కక్ష సాధించాలనుకుంటే మీరు జైల్లో ఉండేవారు

- నాడు డ్రోన్ ఎగరేస్తే ఎంపీ అయిన నన్ను జైలుకు పంపించారు
- నా బిడ్డ పెళ్లికి మధ్యంతర బెయిల్‌పై రావాల్సిన పరిస్థితి వచ్చింది
- వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా డబ్బులు వృధా చేశారు
- కేటీఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ ఆగ్రహం



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ము నుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. మిగతా 2లో..

## తెలంగాణ అసెంబ్లీలో కాగ్ నివేదిక

**ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

- 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు
- వ్యయం రూ.2,19,307 కోట్లు..
- పద్దులో 79 శాతం వ్యయం
- ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా రూ.1,11,477 కోట్లు ఖర్చు
- వివరాలు వెల్లడించిన ప్రభుత్వం



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక ఏడాది ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించారు.ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా పేర్కొన్నారు. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని తెలిపారు. జీఎస్డీపీలో వ్యయం అంచనా 15 శాతంగా పేర్కొన్నారు. ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు అయింది. అదనంగా రూ.1,11,477 కోట్లు ఖర్చు చేసింది.

**కాగ్ నివేదిక ప్రకారం..**

వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ ద్వారా రూ.10,156 కోట్లు తీసుకున్న ప్రభుత్వం. రూ.35,425 కోట్ల ఓవర్‌డ్రాఫ్ట్‌ను 145 రోజుల పాటు వాడుకుంది.2023-24లో వడ్డీల చెల్లింపుల కోసం రూ.24,347 కోట్ల వ్యయం.వేతనాలకు రూ.26,981 కోట్లు ఖర్చు.ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.83 శాతం నిధులు.2023-24లో మిగతా 2లో..

## అమెరికా మరో షాక్

**భారత్‌లో భారీగా వీసా అపాయింట్‌మెంట్లు రద్దు**

న్యూఢిల్లీ(జనంసాక్షి):



భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం 2,000 వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసినట్లు బుధవారం ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెప్పింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో ఓ భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయం వెల్లడించింది. ఇవి మొత్తం 'బాట్స్' ద్వారా వచ్చినట్లు గుర్తించామని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్ పోస్టులో పేర్కొంది."బాట్స్ చేసిన 2,000 వీసా అపాయిం ట్‌మెంట్స్ భారత్‌లో కాన్సులర్ బృందం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెం ట్స్, ఫిక్సర్లను ఏమాత్రం సహించం. ఈ అపాయిం ట్‌మెంట్లను రద్దు చేయడంతోపాటు.. అనుబంధ ఖాతా లకు షెడ్యూలింగ్ అధికారాలను సస్పెండ్ చేస్తున్నాం. మోసాల నిర్మూలనకు మా ప్రయత్నాలు కొనసాగు తాయి. వాటిని ఏమాత్రం సహించం" అని ఆ పోస్టులో పేర్కొంది.అమెరికా బిజినెస్, విజిటర్స్, బీ1, బీ2, మిగతా 2లో..

### మిగతా మృతదేహాల గుర్తింపు కోసం టన్నెల్‌లోకి క్యాడవర్‌డాగ్స్



మహబూబ్‌నగర్(జనంసాక్షి):దోమలపెంట ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మిగతా 2లో..

## పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికే మొదటి ప్రాధాన్యత

**వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల పూర్తిచేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**దేవన్నపేట వద్ద పంప్‌హౌజ్‌ను మంత్రి పొంగులేటి కలిసి ప్రారంభించిన మంత్రి**

వరంగల్(జనంసాక్షి): వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు.



గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయ న్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ మిగతా 2లో..

భార్య ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తే **విడాకులు తీసుకోవచ్చు** 9లో

హెచ్‌సీయూ భూములు **వేలం వెయ్యొద్దు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ
ఆ ప్రయత్నం విరమించుకోవాలని వినతి

ఒక్క రూపాయి **కూడా ఇవ్వలేదు**

వయనాడ్ విలయం సమయంలో కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందలేదు: సీఎం విజయన్

**వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం**

తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం

**బంగ్లాదేశ్‌కు ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**

తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు లేఖ

పై వార్తల వివరాలు 2లో..

## ఈజిప్టు తీరంలో ఘోర విషాదం

**పర్యాటకుల జలాంతర్గామి మునిగి ఆరుగురి మృతి!**

కైరో(జనంసాక్షి):ఈజిప్టు తీర నగరమైన హుర్ఘడలో ఎర్ర సముద్రంలో పర్యటకుల జలాంతర్గామి మునిగిపోయింది. ప్రమాద సమయంలో సబ్‌మెరైన్‌లో దాదాపు 40 మంది ఉండగా వీరిలో ఆరుగురు మృతి చెందినట్లు తెలిసింది.మరో తొమ్మిది మందికి గాయాలు కాగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నౌకాశ్రయానికి సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. హుర్ఘడ నగరం పర్యటకానికి మిగతా 2లో..



## కొన్నింటిపైనే తగ్గిస్తాం

- అన్నింటిపై అంటే కుదరదు
- మాకు దేశీయ ప్రయోజనాలే ముఖ్యం
- అమెరికాపై టారీఫ్‌ల తగ్గింపుపై భారత్



న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నారు. ఏప్రిల్ 2 నుంచి అమలయ్యే ప్రతీకార సుంకాలను తప్పించుకునేందుకు అమెరికా దిగుమతులపై టారిఫ్ కోతల వైపు భారత్ మొగ్గుచూపుతోంది. ఈక్రమంలో రెండు దేశాల మధ్య మొదలైన ట్రేడ్ అండ్ టారిఫ్ చర్చల్లో భారత్ దృఢవైఖరిని ప్రదర్శిస్తోంది. కొన్ని వస్తువులపై టారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ.. దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. "సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగిపోయినట్లు కాదు" అని కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారి జాతీయ మీడియాతో మాట్లాడారు."వ్యవసాయ ఉత్పత్తులైన వాల్‌నట్స్, యాపిల్, బాదం వంటి వాటిపై తగ్గింపునకు సిద్ధంగా ఉన్నాం. కానీ భారత్‌లో వ్యవసాయరంగ పరిస్థితులను దృష్టిలోఉంచుకొని గోధుమ, మొక్కజొన్న వంటివాటిపై రాయితీకి అవకాశం లేదు" అని తెలిపారు. ఇక.. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. వచ్చేవారం ఈ చర్యలు అమల్లోకి వస్తాయని స్పష్టంచేశారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన అమెరికాలో తయారయ్యే వాటిపై మాత్రం ఎలాంటి సుంకం ఉండదని పేర్కొన్నారు. "ట్రంప్ నిర్ణయం భారత ఆటోమొబైల్ పరిశ్రమపై గణనీయంగా ఉంటుంది. కానీ ద్విచక్ర వాహనాలు, చిన్నపాటి కార్లపై కొన్ని సుంకాలు తగ్గించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని మిగతా 2లో..

## పుతిన్ త్వరలో చనిపోతాడు..

**జెలెన్‌స్కీ వివాదాస్పద వ్యాఖ్యలు**



కీవ్(జనంసాక్షి):రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఉద్దేశిస్తూ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పుతిన్ త్వరలో చనిపోతాడని ఆయన పేర్కొన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు.'పుతిన్ త్వరలో చనిపోతాడు. అది వాస్తవం. దీంతో ఇరుదేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ముగిసిపోతోంది. ఈ యుద్ధం కొనసాగాలని రష్యా కోరుకుంటోంది. ఇది ముగిసేలా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావాలి' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇటీవల పుతిన్ ఆరోగ్యంపై వచ్చిన ఊహాగానాల నేపథ్యంలోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పుతిన్ దగ్గుతున్నట్లు, అతని కాళ్లు, చేతులు వణుకుతున్నట్లు ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. దీంతో ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, ఆ వీడియోలో ఉన్న దృశ్యాలు 2022 నాటివని తెలుస్తోంది.గతంలోనూ పుతిన్ ఆరోగ్య పరిస్థితులపై మీడియాల్లో అనేక కథనాలు వెలువడ్డాయి. ఆయన డూప్‌ని సైతం ఉపయోగిస్తున్నారంటూ మిగతా 2లో..

### మనిషికి పంది కాలేయం..

**చైనా వైద్యుల అరుదైన ఘనత**

బీజింగ్(జనంసాక్షి):
వైద్య రంగంలో మరో అరుదైన ప్రయోగం. బ్రెయిన్ డెడ్ అయిన మనిషి శరీరంలో పంది కాలేయాన్ని అమర్చారు. ఈ మేరకు చైనా వైద్యులు ప్రకటించారు. భవిష్యత్తులో రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. మానవ శరీరంలోకి సరిపోయేలా జన్యు మిగతా 2లో..



## తెలంగాణ అసెంబ్లీలో కాగ్ నివేదిక..

కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు మొత్తం రూ.9,934 కోట్లు రెవెన్యూ రాబడుల్లో 45 శాతం వేతనాలు, వడ్డీ చెల్లింపులు, పింఛన్లకే ఖర్చు రెవెన్యూ మిగులు రూ.779 కోట్లు రెవెన్యూ లోటు రూ.49,977 కోట్లు, జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 3.33 శాతం 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రుణాల మొత్తం 4,03,664 కోట్లు 2023-24 ముగిసే వరకు జీఎస్డీపీలో అప్పులు 27 శాతం 2023-24 వరకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల మొత్తం రూ.2,20,607 కోట్లు 2023-24లో మూలధనం కింద రూ.43,918 కోట్ల ఖర్చు స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధులు రూ.76,773 కోట్లు స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో 11 శాతం పెరుగుదల

## ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు

వయనాడ్(**జనంసాక్షి**): గతేడాది కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. దీంతో అక్కడి బాధిత కుటుంబాల పునరావాసం కోసం నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు కేరళ సీఎం పినరయి విజయన్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయనాడ్ కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమన్నారు. కేరళలోని గతేడాది జులై 30న మండక్కై, చూరాల్‌మల సహా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గల్లంతైన విషయం తెలిసిందే. ఈ విలయానికి సర్వం కోల్పోయిన బాధితుల కోసం కాల్పెట్టలోని ఎల్‌స్టన్ ఎస్టేట్‌లో ప్రభుత్వం సేకరించిన స్థలంలో ప్రభుత్వం టౌన్‌షిప్ నిర్మిస్తోంది. దాదాపు 64 హెక్టార్ల విస్తీర్ణంలో ఒక్కో ప్లాటుకు ఏడు సెంట్లు చొప్పున వెయ్యి చదరపు అడుగుల చొప్పున ఈ టౌన్‌షిప్‌లో ఇళ్లు నిర్మిస్తున్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

### తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం

చెన్నై(**జనంసాక్షి**): కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు-లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

## బంగ్లాకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు: మోడీ

### తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు లేఖ

న్యూఢిల్లీ(**జనంసాక్షి**):బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

## హెచ్‌సీయూ భూములు వేలం వెయ్యొద్దు

– సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్(**జనంసాక్షి**): హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం



రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభజన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## మేం కక్ష సాధించాలనుకుంటే మీరు జైల్లో ఉండేవారు

కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచే సుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు ఆందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు.

## వ్యక్తిగత కక్షలొద్దు

హైదరాబాద్(**జనంసాక్షి**):సీఎం రేవంత్‌రెడ్డి కక్షసాధింపు రాజకీయాలు సరికాదని అసెంబ్లీలో కేటీఆర్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిందే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రంలో ఉప్పు -నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి గారికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు.ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి..

## స్టాలిన్ బుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(**జనంసాక్షి**):అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు..

## రూ.10లక్షల కోట్లతో భారీగా రహదారుల విస్తరణ

ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. "రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం" అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.మరోవైపు దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## త్వరలోనే 'సహకార్ ట్యాక్సీ'

### దేశీయంగా క్యాబ్ సర్వీసులు ప్రారంభిస్తాం
### కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి
### ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యానికి తెర!
### చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం

న్యూఢిల్లీ(**జనంసాక్షి**): ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ప్లాట్‌ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు-సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ-మరింత పెరుగుతుందని తెలుస్తోంది.

## అమెరికా మరో షాక్

స్టూడెంట్ వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వెయింటింగ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ, ఏజెంట్లకు డబ్బులు చెల్లిస్తే మాత్రం కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు దొరకడం పర్యటక రంగంలో సర్వసాధారణం. ఇందుకోసం ఒక్కో వీసా దరఖాస్తుదారుడి నుంచి రూ.30,000 నుంచి రూ.35,000 వరకు ఏజెంట్లు వసూలు చేస్తారు. తమ కుమారుడు అమెరికాలోని విశ్వవిద్యాలయంలో చేరడానికి సొంతంగా వీసా అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించగా అది సాధ్యం కాలేదని, అదే ఏజెంటుకు రూ.30వేలు చెల్లిస్తే వెంటనే వచ్చిందని ఓ వ్యక్తి ఆంగ్ల వార్తా పత్రికకు వెల్లడించాడు.సాధారణంగా వీసా దరఖాస్తుదారుడు సొంతంగా అప్లికేషన్ పంపిస్తే.. సమీప భవిష్యత్తులో అపాయింట్‌మెంట్ డేట్లు లభించవు. కానీ, ఏజెంట్లు కొన్నిరకాల ప్రత్యేకమైన బాట్స్‌ను వినియోగించి స్లాట్లను బ్లాక్ చేస్తారు. 2023లో బీ1, బీ2 అపాయింట్‌మెంట్ల 999 రోజుల మార్కును చూపించింది. దీంతో భారతీయ దరఖాస్తుదారుల కోసం ఫ్రాంక్‌ఫర్ట్, బ్యాంకాక్, ఇతర ప్రదేశాల్లో అమెరికా అపాయింట్‌మెంట్లను తెరవాల్సి వచ్చింది.దాదాపు మూడేళ్ల క్రితం వీసా వెయిట్ సమయం చాలా ఎక్కువగా ఉన్న విషయాన్ని భారత్ ప్రభుత్వం అమెరికా దృష్టికి తీసుకెళ్లింది. దీనిని సీరియస్‌గా తీసుకొన్న అమెరికా ప్రభుత్వం వెయిటింగ్ సమయాన్ని గణనీయంగా తగ్గించింది. తాజాగా ఇప్పుడు బాట్స్ వినియోగాన్ని అడ్డుకోవడంపై దృష్టిపెట్టింది.

## కొన్నింటిపైనే తగ్గిస్తాం

ఆ అధికారి వెల్లడించారు. ఇదిలాఉంటే.. ట్రంప్ నిర్ణయంతో ఆటోమొబైల్ షేర్లు భారీగా కుంగాయి.అమెరికా నుంచి మన దేశంలోకి వస్తున్న ఉత్పత్తులపై ఇక్కడ ఎంత సుంకం విధిస్తే, ఇక్కడినుంచి అమెరికాకు చేరుతున్న అదేతరహా ఉత్పత్తులపై సమాన సుంకాన్ని ఏప్రిల్ 2 నుంచి అమలుచేస్తామని అమెరికా అధ్యక్షుడు ప్రకటించారు. ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రకారం.. భారత ఉత్పత్తులపై అమెరికా సగటున 2.2% సుంకం విధిస్తుండగా.. అమెరికా ఉత్పత్తులపై భారత్ సుంకం సగటు 12 శాతంగా ఉంది.

## ఈజిప్టు తీరలో ఘోర విషాదం

ఎంతో ప్రసిద్ధి. ఇక్కడి బీచ్‌లు, పగడపు దిబ్బలు పర్యటకులను ఎంతగానో ఆకర్షి స్తుంటాయి. దీంతో పర్యటక జలాంతర్గాములు ఇక్కడ సేవలందిస్తుంటాయి. ఇందులో సింద్‌బాద్ అనే టూరిస్ట్ సబ్‌మెరైన్ కూడా ఒకటి. సముద్రంలో 25 మీటర్ల లోతు వరకు పర్యటకులను అనుమతిస్తుంటారు. తాజా ప్రమా దంపై సదరు సంస్థ స్పందిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి జలాంతర్గాములు 14 మాత్రమే ఉన్నాయని, వాటిలో రెండు సర్వీసులు తమవేనని పేర్కొంది.హుర్ఘడలో కొంతకాలంగా ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. గత నవంబర్‌లోనూ ఓ టూరిస్టు బోటు మునిగిపోయిన

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికే మొదటి ప్రాధాన్యత

ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరి

దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు."విద్యా, వైద్యం, పర్యాటకం, వ్యాపారం చేయాలనుకునే విదేశీయులకు భారత్ రావాలనుకుంటే కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలి" అని అమిత్ షా హెచ్చరించారు.ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు."సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది" అని ధీమా వ్యక్తం చేశారు.

## పుతిన్ త్వరలో చనిపోతాడు..

ఆరోపణలు వినిపించాయి. పుతిన్ అప్పుడే వీటిని ఖండించారు. రష్యా అధ్యక్షుడి అనారోగ్య పరిస్థితులపై మీడియాలో వస్తున్న కథనాలను క్రెమ్లిన్ ఎప్పటికప్పుడూ ఖండిస్తూ వచ్చింది. అయితే, తాజాగా జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటివరకు ఎవరూ ఎలాంటి ప్రకటన చేయలేదు.మరోవైపు.. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేందుకు 30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనకు ఇప్పటికే కీవ్ అంగీకరించిన సంగతి తెలిసిందే. దీనిపై మాస్కోను ఒప్పించేందుకు అగ్రరాజ్యం చర్చలు ప్రారంభించింది. సౌదీ వేదికగా రష్యాతో అమెరికా అధికారులు మంతనాలు జరుపుతున్నారు. ఇందులోభాగంగానే నల్ల సముద్రంలో దాడులను నిలిపివేసేందుకు ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరినట్లు శ్వేతసౌధం మంగళవారం ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటలకే యూఎస్ అధ్యక్షుడు ట్రంప్.. పుతిన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందంపై తాము మధ్యవర్తిత్వం చేస్తున్నప్పటికీ ఆయన ఉద్దేశపూర్వకంగా దాన్ని అడ్డుకుంటున్నట్లు కన్పిస్తోందన్నారు.

## మనిషికి పంది కాలేయం..

సవరణలు చేసిన ఓ పంది కాలేయాన్ని వైద్యులు సేకరించారు. బ్రెయిన్ డెడ్ అయిన మానవ శరీరంలోకి దాన్ని మార్పిడి చేశారు. గతంలోనూ అమెరికా వైద్యులు పంది మూత్రపిండాలు, గుండెను విజయవంతంగా అమర్చారు. అయితే.. ప్రపంచవ్యాప్తంగా కాలేయ దాతలకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. ఈ పరిణామాల దృష్ట్యా వైద్యులు మానవులకు ఈ సమస్య నుంచి ఉపశమనం కల్పించేందుకు పరిశోధనలు చేస్తున్నారు."జన్యు సవరణలు చేసిన పందుల అవయవాలను.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించే అవకాశం ఉంటుంది. మళ్లీ మానవ కాలేయ దాత దొరికేంతవరకు ఆ రోగికి ఎలాంటి ఇబ్బందిలేకుండా ఉపయోగపడుతుంది. 10 రోజుల పాటు ఆ వ్యక్తి వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు.

## మృతదేహాల గుర్తింపు కోసం టన్నెల్‌లకి క్యాడవర్‌డాగ్స్

సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, ఎన్.చంద్ర, అధికారులు పాల్గొన్నారు

# ఇంటర్ తరువాత ఏం చదవాలి?

- 28న టి-సాట్ ప్రత్యేక లైవ్
- 29న భారత రాజ్యాంగంపై ప్రత్యేక ప్రసారాలు
- టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేశాక విద్యార్థులు ఏ కోర్సు చదవాలనే సందిగ్ధం వీడేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఇంటర్ విద్య పూర్తి చేశాక ఏ కోర్స్ చదవాలి, సైన్స్, మ్యాథ్స్ లేదా ఏ ఇతర వృత్తి విద్య కోర్సులు ఎంచుకోవాలనే విషయమై అవగాహన కల్పించేందుకు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో నిర్మాణ్ మరియు ఆస్మాన్ ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ నెల 28వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 11 గంటల నుండి టి-సాట్ నిపుణలో జరిగే ప్రత్యేక లైవ్ కార్యక్రమంలో ఇదే అంశంపై నిపుణులు ప్రత్యేక సలహాలు-సూచనలు అందించనున్నారు. సుమారు 10 లక్షల మంది ప్రభుత్వ, ప్రయివేటు విద్యార్థులు ఈ యేడాది ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యారని, వారి భవిష్యత్ ను నిర్ణయించే సరైన నిర్ణయాన్ని సూచించే విధంగా ప్రసార కార్యక్రమం ఉంటుందని, కార్యక్రమాన్ని విద్యార్థులు, విద్యార్థుల తల్లదండ్రులు సద్వినియోగపరుచుకోవాలని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణు గోపాల్ రెడ్డి గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కోరారు. లైవ్ ప్రసారాలు టి-సాట్ నెట్వర్క్ చానళ్లతో పాటు టి-సాట్ యాప్, యూట్యూబ్ లో అందుబాటులో ఉంటాయన్నారు.

**భారత రాజ్యాంగంపై ప్రత్యేక ప్రసారాలు**

భారత పౌరులు అత్యంత ప్రాధాన్యంగా భావించే భారత రాజ్యాంగంపై టి-సాట్ ప్రత్యేక ప్రసారాలు అందించనుంది. భారత రాజ్యాంగం రూపకల్పన, నిర్మాణం, ప్రాథమిక సూత్రాలు, కేంద్ర-రాష్ట్రాల మధ్య సంబంధాలు తదితర ప్రధాన అంశాలపై అరగంట నిడివిగల సుమారు 15 ఎపిసోడ్స్ ప్రసారం కానున్నాయి. మార్చి 29వ తేదీ శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఒంటి గంటన్నర వరకు నిపుణ, అదే రోజు ఆరు గంటల నుండి ఆరున్నర గంటల వరకు విద్యలో ప్రసారమౌతాయి. రాజ్యాంగాన్ని రూపొందించి సుమారు 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కొత్త సమాజానికి రాజ్యాంగం ప్రాధాన్యతలు తెలియజెప్పేందుకు టి-సాట్ ప్రయత్నిస్తోందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత తప్పనిసరిగా వినియోగించుకోవాలని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# ‘స్థానిక’ సమరానికి జూలైలోనే ముహూర్తమా?

- ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు
- తదుపరి సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రానుందా?



హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికలపై మరోసారి ప్రచారం మొదలైంది. ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశారు. ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. గవర్నర్ సంతకం చేయగానే గెజిట్ విడుదల కానుంది. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసింది.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని ఏ స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు.జూలైలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. మొదటి జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఆ తరువాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు రకాల ఎన్నికలు జరగనున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రధాని మోదీని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేసినందున, ఆయా పార్టీల ప్రతినిధులు బీసీ బిల్లులకు ఆమోదం వస్తుందనే అంచనాలో కాంగ్రెస్ అధినాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడనుంది. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లవద్దని, కేంద్రానికి 2,3 నెలల సమయం ఇచ్చాక అప్పటికీ కేంద్రం షెడ్యూల్-9లో చేర్చకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచించాలని ప్రభుత్వం చూస్తుంది.

**సర్పంచుల పదవీకాలం ముగిసి 14 నెలలు..**

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక 14 మాసాలు కావస్తుంది. ఇక జెడ్పీ,మండల పరిషత్ ల గడువు ముగిసి 8 నెలలు అవుతుంది. మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసి రెండు నెలలు అయ్యింది. వీటితో పాటు సహకార సంఘాల పదవీకాలాన్ని మరో 6 నెలలపాటు పొడగించారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయి.

**బీసీ గణనతో మార్చిలో ఎన్నికలు వాయిదా**

అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి. కానీ చివరి నిమిషంలో బీసీ గణనకు మరో సారి గడువు ఇవ్వడం, దానికి చట్టబద్ధత కల్పించడం కోసం ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు బీసీ బిల్లుపై కేంద్రం స్పష్టత, మరోవైపు వేసవిలో తాగు, సాగునీరు, విద్యుత్ సమస్యలు సహజంగానే ఉండే అవకాశం ఉన్నది. అందుకే జూన్ నుంచి ఎన్నికల రిజర్వేషన్ అధికారిక ప్రక్రియను ప్రారంభించడంతో జులైలో ఎన్నికలు జరుగుతాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. అప్పటికల్లా వర్షాలు కురుస్తాయని,విద్యుత్,సాగు, తాగు నీటి సమస్యలు తీరుతాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని, పార్టీకి సానుకూల ఫలితాలు వస్తాయని బావిస్తున్నారు.

**నిధుల రావాలంటే ఎన్నికలు జరగాల్సిందే..**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపేసింది.మరోవైపు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే పాలకవర్గం ఆమోదం తప్పనిసరి. అత్యవసరమైన పనులు మినహా మిగిలిన పనులు చేయడానికి అవకాశం లేదు. ఇక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏడాదిగా నిలిచిపోయాయి. దీంతో స్థానిక సంస్థలు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రత్యేక అధికారులు 2 రకాల విధులు నిర్వహించడం కష్టంగా మారిందని టాక్. అదే సమయంలో రాజకీయంగా పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఇవ్వడానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి వారికి అవకాశం కల్పించాలని అధికార పార్టీ చూస్తుంది. ఏ రిజర్వేషన్ కింద ఎవరిని బరిలో నిలబెట్టాలనే దానిపై ఇప్పటికే క్లారిటీ వచ్చినట్లు తెలిసింది.దీంతో ఎన్నికల బరిలో నిలవడానికి అధికార పార్టీ పూర్తిస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి నష్టం






- పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్: మంత్రి సురేఖ
- సీఎం చేత ‘ప్లాస్టిక్ వినియోగం - ప్రమాద ఘంటికలు’ పుస్తక ఆవిష్కరణ
- మండలి చైర్మన్, స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలకు స్టీల్ టిఫిన్ బాక్సు అందజేత

హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని... పర్యావరణాన్ని నష్టపరచొద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంత్రి కొండా సురేఖ పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులకు జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ టిఫిన్ బాక్సు, బట్ట సంచులను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి ఉన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 5,00,000,00,00,000 (5 లక్షల కోట్లు) కంటే ఎక్కువ ప్లాస్టిక్ సంచులు వాడి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిమిషం 10,00,000 (10 లక్షలు) వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తయిన మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 630 కోట్ల టన్నులు అని వివరించారు. వీటిలో 79% ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలు, నీటి వనరులలో పారేస్తున్నారన్నారు. మిగిలిన 12% ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై వదిలేస్తున్నారని చెప్పారు. 9% మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు... మన కాల్వలు, సరస్సులు, నదీ ప్రవాహాలను అడ్డుకుంటున్నాయన్నారు. మొక్కలు, వృక్షాలు, జంతు జలాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కాన్సర్ కారక విషపూరిత వాయులు వెలువడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్‌లు జంతువులు, మానవ శరీరాల్లోకి చొరబడతాయని, అందుచేత, ఎస్‌యూపీ వద్దు... సే నో టూ ఎస్‌యూపీ నినాదంతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఎస్‌యూపీ వినియోగం పూర్తిగా నివారించి బయో డిగ్రెడబుల్ వస్తువులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు... నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు లాంటివి నివారించి జూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. జూట్ బ్యాగ్, బట్ట సంచులు, అలాగే ప్లాస్టిక్ బ్లాటిల్స్ వినియోగాన్ని నివారించి దానికి బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ బాటిల్స్ ఉపయోగించాలని.... వీరందరి సురేఖ కాపర్ బాటిల్ నేతలందరికీ అందజేశారు. ప్లాస్టిక్ బాక్సులలో ఆహారాన్ని వినియోగించొద్దని తెలియజేస్తూ స్టీల్ టిఫిన్ బాక్సును అందజేశారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి
- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్




హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈఓ డి. దివ్యదేవరాజన్ తో కలిసి సెర్ఫ్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.



# వంతెనకు జైపాల్ రెడ్డి పేరు పెట్టండి

- టీపీసీసీ కార్యదర్శి సామ్యూల్ కార్తీక్

హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి పటాన్చెరు నియోజకవర్గంలను అనుసంధానం చేస్తూ బీహెచ్ఈఎల్ సమీపంలో జాతీయ రహదారిపై నిర్మించిన వంతెన ఇటు చేవెళ్ల, మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉంది. ఈ వంతెనకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం విశేష కృషిచేసిన ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి లేదా భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేర్లను పరిశీలించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని కలిగించేలా ఆవిష్కరణ వరకు వంతెనకు పేరు ఖరారు చేయాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అసెంబ్లీలోని ఛాంబర్ లో టీపీసీసీ కార్యదర్శి సామ్యూల్ కార్తీక్ కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## నూతన సాంకేతిక పద్ధతులతో

# రైతులు అధిక దిగుబడులు సాధించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ ప్రతినిధి, మార్చి 27 (జనంసాక్షి): వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించి అధిక రాబడి పొంది ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం వరంగల్ లోని రంగషాయిపేట ఎస్ కే ఫంక్షన్ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ముగింపు సమావేశానికి గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆధునికమైన విత్తనాలు, తగినంత విద్యుత్ సరఫరా సులభతరమైన మార్కెట్ అందుబాటులో పొందేటట్లు చూసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈలాంటి రైతు ఉత్పాదక మేళాలు రైతుల్లో కొత్త అధ్యాయానికి బాటపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తాయని అన్నారు.మండలాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ మేళా ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఎఫ్‌పిఓలు అభివృద్ధి సాధించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ 2025కు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 40 కి పైగా ఎఫ్‌పిఓలు వ్యవసాయ అనుబంధ శాఖలు 10కి పైగా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. సాంకేతికత బదిలీలో భాగముగా వివిధ విషయ నిష్ణాతులు, ఎఫ్‌పీఓలకు రైతు ఉత్పత్తిదారు సంఘాల స్వావలంబన, వ్యవసాయ అనుబంధ రంగాలలో పాటించవలసిన మెళకువలు, వివిధ రుణ సదుపాయాలపై అవగాహన, బాంకు లింకేజ్, విభిన్నతతో, వైవిధ్యంగా ఎఫ్పీ వోలు చేపట్టవలసిన కార్యక్రమాలు, కార్యచరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి పథకాలు వాటి సద్వినియోగం, వివిధ శాఖలకు చెందిన విషయ నిష్ణాతులతో అనుసంధానం తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ మేళలో వివిధ ఎఫ్ పీ ఓలు 40 స్టాళు ృఏర్పాటు చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్టాల్ నిర్వాహకులకు. కలెక్టర్ చేతుల మీదుగ్స ప్రథమ, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు అందించడం తో పాటు 37 స్టాళ్ల ఎఫ్ పీ ఓ ప్రతినిధులకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలు కలెక్టర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి( డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్) రమన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్రావు, నాబార్డు ఏజీఎం రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ వరంగల్ రాజు, కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, మామునూరు రాజన్న, జిల్లాకు చెందిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల, క్లస్టర్ మరియు గ్రామస్థాయి అధికారులు, 600 మందికి పైచిలుకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేయాలి




కరీంనగర్, మార్చి 27 (జనంసాక్షి) : ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కళాశాలను యూనివర్సిటీ కేంద్రంగా కాకుండా హుస్నాబాద్‌లో నెలకొల్పడంపై మండిపడ్డారు. ఇటీవల పెద్దపల్లిలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాతవాహన యూనివర్సిటీకి ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలను, లా కళాశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉన్న కరీంనగర్ జిల్లాకు కాకుండా ఇతర జిల్లాలకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేయడంపై తేజ్ దీప్ రెడ్డి గారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీలోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పితే విద్యార్థులకు అనువుగా ఉంటుందని యూనివర్సిటీలో 200 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదని , విద్యార్థులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేసే వీలుంటుంది. ఆయన అభిప్రాయం పడ్డారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కళాశాల ఉంటే విద్యార్థులకు వసతి సౌకర్యం దొరకడం సులువ వుతుందని, హుస్నా బాద్‌లో కళాశాల ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అక్కడ సీటు పొందే విద్యార్థులకు వసతి, రవాణా తదితర సమస్యలు ఎదురవుతాయనే అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు, విద్యార్థి, యువతకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని , ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకొని, ఇంజనీరింగ్ కళాశాలను కరీంనగర్‌లోనే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తున్నామని , శాతవాహన విశ్వవిద్యాలయానికి చెందిన ఇంజనీరింగ్ కళాశాల హుస్నాబాద్‌లో ఏర్పాటు చేయడం సరికాదని ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలనీ పేర్కొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన శాసనసభ్యులు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ ఆవరణలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో తాము ఆందోళనబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం
28 మార్చి 2025
తెలంగాణ

# సునిశిత హాస్యానికి, వ్యంగ్యానికి చోటులేని ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యంలో వ్యంగ్యం ఓ కీలకమైన ఆయుధం. ఇది అధికారాన్ని ప్రశ్నించేందుకు, పాలనలోని లోపాలను ఎత్తిచూపేందుకు సామాన్య ప్రజలకు ఓ సాధనంగా పనిచేస్తుంది. అయితే, భారతదేశంలో హాస్యానికి, వ్యంగ్యానికి ఉన్న చోటు క్రమంగా సంకుచితమవుతోంది. ముఖ్యంగా రాజకీయ నేతలు వ్యంగ్యానికి బహుళత్వాన్ని కోల్పోయి, దాన్ని వ్యక్తిగత దాడిగా భావిస్తూ కఠిన చర్యలకు దిగుతున్నారు. ఇటీవల ఓ హాస్యనటుడి సోషల్ మీడియా పోస్టులపై వివాదం, వ్యంగ్య రచయితలు, కమెడియన్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఈ ధోరణిని స్పష్టంగా చూపుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన విమర్శలను అణచివేసే ప్రమాదకరమైన దిశగా సాగుతోంది.

నాయకులను వ్యంగ్యంగా విమర్శించగలగడం పరిపూర్ణ ప్రజాస్వామ్యాన్ని సూచించే ఆరోగ్యకరమైన లక్షణం. అమెరికాలో రాత్రివేళ కామెడీ షోల్లో అధ్యక్షుల్ని వ్యంగ్యంగా చీల్చిపారేస్తారు. బ్రిటన్‌లో ప్రధానమంత్రిని కార్టూన్ల రూపంలో ఉల్లాసంగా ఎండగడతారు. భారతదేశంలోనూ గతంలో ఆర్.కే. లక్ష్మణ్, జస్పాల్ భట్టీ, శంకర్ పిళ్లై వంటి ప్రముఖులు వ్యంగ్యాన్ని ప్రభావవంతంగా వినియోగించారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. హాస్యనటులు, వ్యంగ్య రచయితలు కేవలం అధికారాన్ని ప్రశ్నించినందుకు తీవ్ర ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారు.

ఈ ధోరణికి నిదర్శనంగా నిలిచిన ఘటనల్లో "మునావర్ ఫరూకీ" అరెస్టు ప్రధానమైనది. 2021లో అతను చెప్పని జోక్ కోసం జైలుకు పంపబడటం శాసన వ్యవస్థ ఎంత తీవ్రంగా స్పందిస్తుందో తెలియజేస్తుంది. ఇదే విధంగా, కార్టూనిస్టులు, సోషల్ మీడియా వినియోగదారులు కూడా రాజకీయ నాయకులపై వ్యంగ్యంగా పోస్టులు పెడితే, నేర పరమైన చర్యలు ఎదుర్కొంటున్నారు. దేశంలో సెడిషన్ చట్టాలు, పరువు నష్టం దావాలు, పోలీసుల ద్వారా వేధింపులు ఇవన్నీ వ్యంగ్యాన్ని అణచివేయడానికి



ఉపయోగించబడుతున్నాయి.

రాజకీయ కార్టూనిస్టులు కూడా ఇటీవలి కాలంలో లక్ష్యంగా మారుతున్నారు. "ఆసీమ్ త్రివేది" వంటి వారిపై దేశద్రోహం చట్టాన్ని ప్రయోగించడం దీనికి ఉదాహరణ. సామాన్య పౌరులు సోషల్ మీడియాలో వ్యంగ్య పోస్టులు పెడితేనూ చట్టపరమైన చర్యలు తీసుకునే ధోరణి పెరుగుతోంది. ప్రభుత్వం అందుబాటులో ఉంచుకున్న కొందరు అనుచరులు కూడా వ్యంగ్యాన్ని 'అపకీర్తి'గా అభివర్ణిస్తూ దాన్ని అణిచివేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ పాలన పట్ల వ్యంగ్యంగా స్పందించాలన్న స్వేచ్ఛ క్రమంగా హరించబడుతోంది. రాజకీయ నాయకులు నిత్యం ప్రజాస్వామ్యం, భావప్రకటన స్వేచ్ఛ గురించి ప్రసంగాలు ఇస్తారు. కానీ, అదే స్వేచ్ఛ వ్యంగ్య రూపంలో వచ్చినప్పుడు వారు దాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. శక్తివంతమైన నేతలు వ్యంగ్యాన్ని భరించలేకపోవడం వారి అధికార దురహంకారాన్ని సూచించే విషయం. తమ పరువు నష్టం జరుగుతుందని వారు భావించినప్పుడల్లా చట్టాల సహాయంతో వ్యంగ్యాన్ని అణిచివేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం.

ఇది కేవలం వ్యక్తిగత వ్యంగ్యంపై నిషేధం కాదుబీ ప్రజాస్వామ్య సంస్కృతిపై ఎదురీదే ధోరణి. చారిత్రకంగా చూస్తే, హాస్యం, వ్యంగ్యం అనేవి సామాజిక మార్పులను తీసుకొచ్చాయి. చార్లీ చాప్లిన్ "ది గ్రేట్ డిక్టేటర్ " చిత్రంలో హిట్లర్ పాలనను ఎండగట్టాడు. సోవియట్ యూనియన్‌లో నిరంకుశ పాలనను వ్యంగ్య రచయితలు తీవ్రంగా విమర్శించారు. హాస్యం ఎప్పుడూ దురాచార పాలనను ప్రశ్నించే శక్తిగా పనిచేసింది. అయితే, ఇప్పుడు భారత్‌లో దీనికి విరుద్ధ ధోరణి స్పష్టమవుతోంది.

రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థులను ఎద్దేవా చేయడానికి హాస్యాన్ని వినియోగిస్తారు. కానీ, అదే హాస్యం తమను ప్రశ్నించినప్పుడు తీవ్రంగా స్పందించడం వారి అసహనానికి నిదర్శనం. దీనివల్ల ప్రజల్లో వ్యంగ్యాన్ని, విమర్శను భయంతో కూడిన చర్యగా భావించే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది భవిష్యత్తులో ప్రజాస్వామ్య బలహీనతకు దారి తీస్తుంది.

స్వేచ్ఛను పరిమితం చేయడం కన్నా వ్యంగ్యాన్ని ప్రజాస్వామ్య సంస్కృతిగా స్వీకరించాలి. ప్రజలు, మీడియా, న్యాయవ్యవస్థఈ మూడు కూడా హాస్యాన్ని అణచివేయడానికి ఉద్దేశించిన చర్యలను ఎదిరించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా కొనసాగాలంటే వ్యంగ్యానికి, విమర్శకు స్వేచ్ఛ కల్పించాల్సిందే. ఎందుకంటే, రాజకీయ నేతలు వ్యంగ్యాన్ని భరించలేకపోతే, ప్రజాస్వామ్యంలో అసలు యథార్థ సమస్య ఏమిటో అర్థం చేసుకోవాలి.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## ఖాయం!

ఇంకేమైనా పాపాలుంటే
అవికూడా చేసేయండి!
ఇంకమీకు అవకాశం లేదు
రోజులు దగ్గరపడ్డాయి!
వర్ణవ్యవస్థతో మొదలై
మీరు చెయ్యని పాపం లేదు!
ఇదీ అదీ అననేలా? మీకు
ఇప్పటికీ అవే బుద్ధులు!
చార్వాకుల కాలం నుండి
ఎందరో త్యాగ జీవులు
మీ క్రూరత్వానికి నేటికీ
పిట్టల్లా రాలిపోతున్నారు!

ఆత్యాగాలుఫలించేరోజు
దగ్గరలోనేఉందిమీసనాతన
(అ)ధర్మానికిమూడుకాళ్ళు
ఇప్పటికేవిరిగాయి!
మీకు మిగిలింది ఒకటే కాలు
అదికూడా విరగటం ఖాయం
ఎవరిని తొక్కిపెట్టి ఉంచారో
వాళ్ళు ఒక్కపెట్టున లేస్తారు!
ఇంకేమన్నా మిగిలుంటే
ఆ పాపాలన్నీ వెతుక్కోండి
సనాతన, హిందూ ముస్లిం
ఇవేగా మీ పెడబుద్ధులు!
లక్షలకొద్దీఅంబేద్కర్ లు
కోట్లకొద్దీ మార్క్స లు
మనుస్మృతిఒక్కటేకాదు
మతగ్రంథాలన్నీకాల్చటంఖాయం
దేవుడుకూడా మిగలడు
ఆ స్థానంలో'అమ్మానాన్న'!
వాళ్ళే ప్రత్యక్ష దైవాలు!
వాళ్ళకే పాదాభి వందనం!
రోజూ వాళ్ళఆశీస్సులతో
మేం 'పని'లోకివెళతాం!

పరమపదించి ఉంటేవాళ్ళ
ఫొటోకు నమస్కరిస్తాం!
మీలాగా రోజుకొక కొత్త
దేవుణ్ణి సృష్టించే 'కర్మ '
మాకు పట్టలేదు–ఆ
'కర్మ' లన్నీ మీతో సరి!
కానివ్వండి కానివ్వండి
కత్తి సుత్తి కొడవలి నాగలి
చైతన్యంతో వ్యధార్త
జీవిత యాదార్థ దృశ్యం!
కనిపిస్తోంది చూడండి!
రాబోయే రోజులన్నీ
సమధర్మం సమన్యాయం
సమసమాజ నిర్మాణం!
కార్మిక కర్షక అణగారిన
సహస్రజాతులు–మిమ్మల్ని
మీ కార్పొరేట్లని నడిరోడ్డుపై
నిలబెట్టటం 'ఖాయం'!!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్


# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్ల పాలనా కాలంలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించింది. గడిచిన 10 బడ్జెట్లలో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యకు మొండి చేయి చూపింది. దీనితో ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందింది.

బిఆర్ఎస్ పార్టీ అవలంబించిన అవినీతి, నియంతృత్వ, విద్యార్థి వ్యతిరేక విధానాలతో 2023 నవంబర్–డిసెంబర్ నెలలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చవిచూసింది.

తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక అంశాలతో పాటు ఎన్నికల సమయంలో ప్రభుత్వ విద్య పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తామని, అలాగే ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది .

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడవ సారి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 2025–26 వార్షిక బడ్జెట్ ను 3,04,965 కోట్ల తో ప్రవేశపెట్టింది. దీనిలో కేవలం 23,108 కోట్లు అంటే7.57 శాతం మాత్రమే ప్రభుత్వ విద్యారంగానికి కేటాయించారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా మూడవ సారి విద్యారంగాకి బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ నిలిచింది. ఒకవైపు బడ్జెట్లో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రసంగిస్తూ విద్య రంగంలో వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక వసతులతో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటైన మౌలిక సదుపాయాలతో విద్యను అందిస్తామని చెబుతూనే మరోవైపు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం వలన పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది. వీరు కేటాయించిన బడ్జెట్ మరుగున పడిపోతున్న ప్రభుత్వ విద్యను గాడిలా పెట్టే విధంగా లేదు. విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల మరియు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్య సంస్థలు వెంటిలేషన్ పై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యా రంగం నిధుల లేమితో అనేక సమస్యల విష వలయంగా మారింది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం కోసం ప్రత్యేకమైన గ్రాంట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విద్యారంగానికి బడ్జెట్లో 15శాతం



నిధులు కేటాయిస్తామని చెప్పడంతో పాటు18 ఏండ్లు పైబడి చదువుకునే విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేస్తామని,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు 10వ తరగతి పాసయితే రూ.10,000, ఇంటర్ పాసయితే రూ.15,000, గ్రాడ్యుయేషన్ పూర్తిచేస్తే రూ.25,000, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. లక్ష, ఎంఫిల్, పీహెచ్ఎ పూర్తిచేస్తే రూ.5 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా వీటికి కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు మరోసారి బట్టబయలు అయ్యాయి. యూనివర్సిటీల్లో చదువుకునే విద్యార్థులకు రూ.10 వేల ఫెలోషిప్ ఇస్తామన్నారు. విదేశీ యూనివర్సిటీల్లో చదువుకునే ప్రతి ఎస్సీ, ఎస్టీ, విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తామన్నరు. కానీ నిధుల కేటాయింపు మాత్రం శూన్యం. ప్రభుత్వ విద్యకు 7.57 శాతం నిధులు మాత్రమే కేటాయించడం ద్వారా ఈ బడ్జెట్ కూడా కొత్త సీసాలో పాత సార మాదిరిగానే ఉంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని ప్రకటించిన కూడా గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన సుమారు 8000 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్స్,స్కాలర్షిప్స్ గురించి బడ్జెట్లో ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళికలు లేవు. ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఇప్పటికే ఈ విద్యా సంవత్సరంలో రెండుసార్లు విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చాయి. అయినా కూడా ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ఎన్నికల సమయంలో 6గ్యారంటీలలో ఒకటైన యువ వికాసం 5వ గ్యారంటీ ఇందులో రెండు ఉప భాగాలు ఉన్నాయి. 1)విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు. 2)ప్రతీ మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని ఇది మా గ్యారెంటీ అని యువ వికాసాన్ని గురించి బడ్జెట్లో ప్రస్తావించలేదు. వాటి ఊసే ఎత్తలేదు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు రెడ్ కార్పెట్ పరచడం, ఫీజుల దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చే విధంగా వీరి బడ్జెట్ ఉంది. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల నిర్లక్ష్యంతో ధ్వంసమైన ప్రభుత్వ విద్యారంగాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ప్రభుత్వ కాలంలో పాఠశాలల కేంద్రీకరణ పేరుతో మూసివేసిన 4,500 పైచిలుకు ప్రభుత్వ పాఠశాలను పునర్ వ్యవస్థీకరించాలి. అలాగే అనేకమంది విద్యార్థుల ఆత్మహత్యలకు మారుపేరుగా మారిన "చైనా"( చైతన్య, నారాయణ) కాలేజీల గుర్తింపును రద్దుచేసి, ప్రైవేట్ యాజమాన్యాలపై ఫీజు నియంత్రణ కమిటీ వేసి నిరంతరం పనిచేసే విధంగా చూడాలి.

నేడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలలో ఫీజులు ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు పెరగడం వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీకి సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంగా వెయ్యి కోట్లు ఇస్తామని మాట తప్పింది. ఈ ప్రభుత్వం అయినా సరిపడ నిధులు కేటాయిస్తుందేమో అని అనుకుంటే రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థకు ఆయువు పట్టైనా యూనివర్సిటీల అభివృద్ధికి బడ్జెట్లో ఎలాంటి నిధులు ప్రత్యేకంగా కేటాయించలేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ యూనివర్సిటీలలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టుల కొరత తీవ్రంగా ఉంది. యూనివర్సిటీలలో నిధులు లేకపోవడంతో వాటి నిర్వాహన కోసం యూనివర్సిటీల అధికారులు ఇప్పటికే విద్యార్థులపై కోర్స్ ఫీజులను, ఎగ్జామినేషన్ మరియు మెస్ ఫీజులను పెంచి విద్యార్థుల పైన మరింత ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వాకంతో ఈ భారం విద్యార్థులపై మరింత పెరగనుంది. బడ్జెట్ లో నూతన విద్యాసంస్థల ఏర్పాటు ప్రస్తావన లేదు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో విద్యార్థులకు నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చింది ఆ హామీలను అమలు చేయాలంటే ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అధికారం లోకి వచ్చిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను సవరించి జాబుల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు అడిగితే జాబ్ క్యాలెండర్ వేస్తామని దాని ద్వారానే పోస్టులను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విధివిధానాలను అసెంబ్లీ సమావేశాల్లో ఖరారు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం "జాబ్ క్యాలండర్" త్వరలో ఇస్తామని దాటవేత ధోరణిని ప్రదర్శించి, ఎన్నో ఆశలతో, కలలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగులను ఇది తీవ్రంగా మోసగించడమే అవుతుంది.

రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య ఎలాంటి మౌలికపరమైన తేడా లేదనిపిస్తుంది. ఏ అంశంపై కూడా స్పష్టమైన విధివిధానాలను, పాలసీలను ప్రకటించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారహిత్యాన్ని తెలియజేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి 15 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి స్పష్టమైన ప్రకటనని ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది.

. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు విద్యార్థులకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో విఫలమయింది.

కె. శ్రీనివాస్
పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి



# ప్లాస్టిక్ కాలుష్యంలో మన వాటా ఎంత!?


ప్రపంచ పర్యావరణానికి ప్రజారోగ్యానికి ప్లాస్టిక్ తీవ్ర హాని కల్పిస్తుంది. జీవజాతి మనుగడనే ప్రశ్నార్థకంలోకి నెట్టేస్తున్న ప్లాస్టిక్ భూతం,మానవ జీవితాల్లోకి శరవేగంగా చొచ్చుకొస్తుంది. ఇంగ్లాండులోని లీడ్స్ యూనివర్సిటీ పరిశోధకులు గత సంవత్సర అధ్యయనం ప్రకారం ప్రపంచంలో ఏటా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ తయారవుతుంది. ఇలా పుట్టుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ,సమర్థ నిర్వహణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కంకణబద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది. ప్రపంచాన్ని ప్లాస్టిక్ కాలుష్యంతో ముంచి వేయటంలో అనేక దేశాల కంటే మన భారతదేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది!. అని ప్రఖ్యాత నేచర్ జర్నల్ తాజా అధ్యయనం తేల్చింది. ఇలా మన తర్వాత స్థానాల్లో నైజీరియా, ఇండోనేషియా, చైనాలు ఆ పాపాన్ని పంచుకుంటున్నాయని,ఈ అధ్యయనాన్ని నిర్వహించిన లీడ్స్ విశ్వవిద్యాలయం పరిశోధకులు వెల్లడించారు. మానవాళికే కాకుండా ఇతర జంతు జాలానికీ, పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమిస్తుంది. ఈ పాపంలో మన వాటా ఎక్కువగా ఉన్నందున తగ్గించుకోవడానికి మనం ఏం చేయాలో ఆలోచించుకోవాల్సిన తరుణమిది. ఈ అధ్యయనం మేరకు ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్ లో 5.2 కోట్ల టన్నులకు పైగా సరైన నిర్వహణ లేక బహిరంగ ప్రదేశాల్లో కాల్చివేయటం లాంటి చర్యల ద్వారా వాతావరణంలో కలిసిపోతుంది. ఇలా అనాలోచితంగా బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్‌ను కాల్చడంతో విషతుల్యమైన కార్బన్ మోనాక్సైడ్ లాంటి వాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఇవి గుండె జబ్బులకు, శ్వాసకోశ వ్యాధులకు, క్యాన్సర్‌లాంటి ప్రాణాంతకాలకు, నరాల సమస్యలకు దారితీస్తున్నాయి. అలాగే మితి మీరిన ప్లాస్టిక్ వినియోగంతో మనకు తెలియకుండానే సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు (మైక్రో ప్లాస్టిక్స్) మనల్ని అన్ని వైపులా ఆవహిస్తున్నాయి. పర్వతాలు, అడవులు,రిజర్వాయర్లు,నదులు, సముద్రాల్లో ఇవి చేరిపోతున్నాయి. ఇలా మనం తినే తిండి నుంచి పీల్చే గాలిలో, తాగే నీటిలోనూ ఉంటున్నాయి.


ప్రతి గంటకు సగటున మనం గాలి ద్వారా 11.3 ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులు పీల్చుకునే ప్రమాదంలో ఉన్నాము. అంతే కాకుండా పర్యావరణంలోకి ప్రవేశించే ప్లాస్టిక్ కాలుష్య భూతం అత్యంత ఎత్తైన ఎవరెస్టు నుంచి అత్యంత లోతైన మరియానా ట్రెంచ్ దాకా ప్రతి చోటును ఆవహిస్తోంది. గమ్మత్తేమంటే ప్రపంచంలో అత్యంత అధికంగా ప్లాస్టిక్ ఉత్పత్తి చేసేవి ధనిక దేశాలు. కానీ వాటిలో ఒక్కటి కూడా టాప్ 90 కాలుష్యకారక దేశాల జాబితాలో లేవు. సుమారు 69శాతం ప్రపంచ ప్లాస్టిక్ కాలుష్యం కేవలం 20 దేశాల నుంచి వస్తోంది. ఇవన్నీ అభివృద్ధి చెందుతున్న,పేద దేశాలే కావడం గమనార్హం!. ధనిక దేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ వాటి నిర్వహణ సమర్థంగా సాగుతుండటమే ఇందుకు కారణంగా అధ్యయనం అభిప్రాయపడుతుంది. భారత దేశంలో ఏటా 58 లక్షల టన్నుల ప్లాస్టిక్ ను కాలుస్తున్నాం. మరో 35 లక్షల టన్నుల ప్లాస్టిక్ను పర్యావరణంలోకి (భూమి,నీరు,గాలిలోకి)వదులుతున్నాం. మొత్తంగా ఏడాదిలో సుమారు 90 లక్షల టన్నులకు పైగా ప్లాస్టిక్ భూతాన్ని ఈప్రపంచంమీదికి వదులుతున్నాం. నైజీరియా(35 లక్షల టన్నులు),ఇండోనేషియా(34 లక్షల టన్నులు), చైనా (28 లక్షల టన్నులు) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచంలోనే మిగిలిన రంగాల మాదిరిగానే ప్లాస్టిక్ కాలుష్యంపై కూడా ధనిక దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన భిన్నంగా ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, నిర్వహణ సరిగ్గా చేయడం ప్రధానమని ధనిక దేశాలు వాదిస్తుండగా.. ప్లాస్టిక్ ఉత్పత్తిని,వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయాలు వెతకాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు అంటున్నాయి. ఆ మధ్య మన దేశ అత్యున్నత న్యాయస్థానం ఆవేదన వ్యక్తపరచినట్లు.. మనం ప్రస్తుతం ప్లాస్టిక్ బాంబుపై కూర్చున్నాం!. ఆ మహమ్మారిని కట్టడిచేయడంలో విఫలమైతే అణ్వస్త్రాలను మించిన ముప్పును భావితరాలు ఎదుర్కోక తప్పదు. ఇంతటి దుర్భర దుస్థితి దాపురించ కూడదంటే? ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత మేరకు తగ్గించాలి. సంబంధిత వ్యర్థాల సద్వినియోగం పట్ల పాలకులు ప్రతి ఒక్కరూ నేను సైతం అంటూ సామాజిక బాధ్యతతో శ్రద్ధ వహించాలి. ప్రపంచాన్ని వణికిస్తున్న ఈ తీవ్రత దృష్ట్యా ప్లాస్టిక్ భూతానికి ముగింపు పలికేందుకు జరిగిన అంతర్జాతీయ ఒప్పంద రూపకల్పనకు 170 కి పైగా దేశాలు చర్చలు జరిపాయి. కానీ ఏకాభిప్రాయం కుదరలేదు?. ఆ ఒడంబడిక చిత్తశుద్ధితో ఎంత త్వరగా సాకారమైతే ప్రపంచ జీవజాతుల,మానవ మనుగడకు అంత మంచిది. ప్రమాదకర ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలపై పరిశోధనలకు చేయూతనివ్వాలి. ప్లాస్టిక్ వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం ద్వారా ఖర్చు తగ్గిస్తూనే, నాణ్యతను పెంచవచ్చనే విదేశాల అనుభవాలతో పాఠం నేర్చుకోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలతో డీజిల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తే, వ్యర్థాలను సంపద సృష్టికి వినియోగించుకోవచ్చు. ఇలా ప్లాస్టిక్ నియంత్రణ నియమాలన్నీ సక్రమంగా అమలయ్యేలా చేస్తూ దాని వాడకం వల్ల కలిగే సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలి. ప్రపంచ,దేశీయ పాలకులు,పాలితులు చిత్తశుద్ధితో కంకణ బద్ధులైతేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి. అంతే కాదు సాధ్యమైన మేరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగంగా పారేయకుండా సరియైన నిర్వహణకు అందజేయటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇలా భావితరాల నెత్తిన ప్లాస్టిక్ బాంబు నుండి ప్రభుత్వాలు రక్షణ కల్పించడానికి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ,సమర్థ నిర్వహణకు ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి చిత్తశుద్ధితో శీఘ్రమే కంకణ బద్ధం కావలసిన తరుణమిది. పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించి అవగాహన, చైతన్యం పెంచుకొని ప్రజలు కూడా మేము సైతం అంటూ బాధ్యతగా వ్యవహరించాల్సిందే..



మేకిరి దామోదర్,
సోషల్ అనలిస్ట్, జిల్లా: వరంగల్,
ఫోన్:9573666650

# కుండ బద్దలు కొట్టే రేవంత్ రెడ్డి





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటు అసెంబ్లీలో, బయట కుండ బద్దలు కొట్టినట్టే విషయాలపై మాట్లాడుతు న్నారు. విపక్షాల మీద విరుచుకుపడడంలోనూ వెనుకాడడం లేదు. వారి సూచనలు స్వీకరించడం లాంటివి కూడా అలాగే ఉంటున్నాయి. ఎక్కడ కూడా లౌక్యం ప్రదర్శించడం లేదు. నిజం చెప్పడానికి వెనకాడడం లేదు. కౌన్సిల్లో కూడా విద్యపై జరిగిన చర్చలో సీఎం దాదాపు సభ్యులందరికీ ప్రశ్నలకు సమాధానం చెప్పారు .రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎలా ఉన్నదో ఆయన ఎక్కడ కూడా దాచుకోకుండా బహిరంగంగా మాట్లాడారు. ఇందుకోసం సీనియర్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీని ఛైర్మెన్ గా కమీషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని చెప్పారు. నాణ్యమైన విద్య కోసం విద్యాభివృద్ధి కోసం ఏం చేస్తున్నారో చెప్పారు. తనకు రాష్ట్ర అభివృద్ధి విషయంలో సూచనలు ఇవ్వాలని రాజకీయాల కతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన అసెంబ్లీలోనూ చెప్పారు.

**రేవంత్‌రెడ్డి పాలనపై ఇతర రాష్ట్రాల్లోనూ ప్రశంసలు :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రశంసలను అందుకున్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు, ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర నరసింహ కొత్త మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

**మంత్రులకు ప్లస్ మార్కులు :**
లాంటి వారి పరిపాలన కూడా బాగుందని జనంలో ప్లస్ మార్కులు పడుతున్నాయి. శ్రీధర్ బాబు అందరికన్నా ముందున్నారు. ప్రజలతో ఆయనకు ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ఉత్తంకుమార్ రెడ్డి ఆయన ఒక భట్టి విక్రమార్క మాదిరే జనం మనిషి బట్టి విక్రమార్క. వీరు లో ప్రొఫైల్. అందరినీ కలుస్తారు. అందరితో మాట్లాడుతారు ఉంటారు. డిప్యూటీ సీఎంగా ప్రస్తుతం రాణిస్తున్నారు భట్టి.

**సింగరేణికి ప్రాణం పోస్తున్న బలరాం :**
సింగరేణికి ప్రాణం పోసే పనిని ప్రస్తుత సీఎండి డౌన్ టు ఎర్త్ గా పేరున్న ఐఆర్ఎస్ అధికారి ఎన్.బలరాం కు సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో అన్ని రకాలుగా సంస్థ అభివృద్ధి కోసం అండదండలుగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు కూడా పుష్కలంగా అమలు చేస్తున్నారు.

**భారీ లాభాల్లోకి సింగరేణి :**
గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్థకు 2024- 25 ఆర్థిక సంవత్సరంలో భారీగా లాభాలు వచ్చే దిశన సింగరేణి పస్తున్నది! సంస్థకు ఊపిరి అయిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించడం కోసం మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇందుకోసం సింగరేణి సిఎండి బలరాం మొత్తం సింగరేణి వ్యాప్తంగా గనులలో అర్థ రాత్రి, అపరాత్రి నిద్రా ఆహారాలు మాని పర్యటనలు చేసి అధికారులను కార్మికులను మోటివేట్ చేయడమే కాకుండా వారి సమస్యలను కూడా వినడం జరిగింది.

**నెంబర్ వన్ కానున్న సింగరేణి :**
మొత్తానికి సింగరేణి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో దేశంలోనే దేశంలోనే సరికొత్త రికార్డులను ఉత్పత్తి రవాణా,ఉత్పాదకత, లాభాలు కార్మికుల సంక్షేమం కార్మికుల సంక్షేమంలో సాధించే పరిస్థితి కనపడుతుంది.

**అన్ని రంగాల్లోనూ చిత్తశుద్ధితో కృషి :**
ఒక సింగరేణి మాత్రమే కాదు, అన్ని రంగాల్లోనూ ఉపాధి పరిశ్రమల స్థాపన వ్యవసాయ అభివృద్ధి విద్య వైద్యంలోనూ నెంబర్‌వన్‌గా నిలబెట్టడం కోసం ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గ సహచరులు చేస్తున్న కృషి ఫలించాలని ఆశిద్దాం.

**నేల మీద నిజాన్ని అంగీకరించాలి :**
నేల మీద నిజం ఎవరికీ నచ్చదు ముఖ్యంగా ప్రతి విషయాన్ని నెగటివ్‌గా తీసుకునే రాజకీయ నాయకులకు అసలుకు నచ్చదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఎప్పుడు పడిపోతుందా అని ఎదురుచూసే విపక్షాలు రాష్ట్రంలో ఎక్కువైపోయాయి. పదేళ్లపాటు పరిపాలన వెలగబెట్టిన వారు తమని ఎందుకు ప్రజలు ఓడ కొట్టారు. నిజం తెలిసి కూడా చెప్పలేకపోతున్నారు. వారి అహం వారికి అడ్డం వస్తుంది. ఎక్కడ కూడా విపక్షాలను చట్టసభల్లో మాట్లాడ నీయని అంతా ఆప్రజాస్వామ్యాన్ని అమలు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇవ్వాల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు. మొదటి 5 ఏళ్ల మాజీ సీఎం కేసీఆర్ పాలనలో మహిళా మంత్రికి క్యాబినెట్లో అవకాశం ఇవ్వని వారు ఈరోజు మహిళా సంక్షేమ అభివృద్ధి గురించి మాట్లాడటం ను ఏమనాలి? ఉర్దులో ఒక డైలాగ్ ఉంటుంది. జిస్కే ఘర్ శీషేకే హోతే హై! ఓహ్ దూస్ రోన్కే ఘరోన్పే పత్తర్ నహీ ఫెక్తే..



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

## హైదరాబాద్ సౌత్ ఆస్ట్రేలియా మధ్య విశిష్ట బంధం




**ఖైరతాబాద్, మార్చి 27 (జనం సాక్షి) :** సౌత్ ఆస్ట్రేలియా ప్రీమియర్ పీటర్ మాలినౌస్కాస్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా పలువురు టెక్నాలజీ ఆవిష్కర్తలతో భేటీ అయ్యారు. వీరిలో పలువురు సౌత్ ఆస్ట్రేలియా యూనివర్సిటీల పూర్వ విద్యా ర్థులు, అలాగే వాణిజ్య భాగస్వాములు కూడా ఉన్నారు.ప్రీమియర్ హోదాలో హైదరాబాద్‌లో తొ లి పర్యటనలో భాగంగా స్టడీఅడిలైడ్ కార్యక్రమం లో మాలినౌస్కాస్ కీలకోపన్యాసం ఇచ్చారు. సౌత్ ఆస్ట్రేలియా యూనివర్సిటీలు మరియు భారతీయ వ్యాపార దిగ్గజాల మధ్య భాగస్వామ్యాలపై ఈ సందర్భంగా ప్యానెల్ డిస్కషన్లు నిర్వహించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ మేనే జ్‌మెంట్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ జీవీఆర్‌కే ఆచార్యు లు, వన్నెస్ క్రయోజెనిక్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ రామ్ కె.ఆలూరు, రీసెర్చ్‌శాట్ వ్యవస్థాప కుడు రవితేజ దుగ్గినేని తదితరులు ఇందులో ప్యా నెలిస్టులుగా వ్యవహరించారు. వన్నెస్ సంస్థ రాకె ట్ల కోసం అధునాతన కాంపోజిట్ ఇంధన ట్యాం కులను తయారు చేస్తున్న భారతీయ అంకుర సం స్థ. రీసెర్చ్‌శాట్ అనేది అడిలైడ్‌లో ఏర్పాటైన స్పేస్–టెక్ స్టార్టప్ అన్నారు.

## పోలీస్ సిబ్బందికి అధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



**గద్వాల నడిగడ్డ, మార్చి 27 (జనం సాక్షి) :** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు.అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్–10, రిఫ్లెక్ట్ జాకెట్స్–10, బ్రీత్ అనలైసర్స్ – 09, బొల్లార్డ్స్–50, బాటమ్స్ –20 , రేడియం టేప్ రోలర్స్ –25 పరికరాలను జిల్లా ఎస్పీ గురువారము తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్, పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు. గతం లో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారా నే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మధ్యం సేవించిండా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు. కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి, ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్‌గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్, ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో అవినీతి అధికారి అరెస్ట్

- లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు



**కుత్బుల్లాపూర్, మార్చి 27 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల సబ్ స్టేషన్‌లో ఏఓ గా విధులు నిర్వహిస్తున్న సురేందర్ రెడ్డి ఓ వ్యక్తి నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ప్రత్యక్షంగా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వినియోగదారుడు 11 కేవీ విద్యుత్ లైన్ కు కేబుల్ వేయడానికి అనుమతులను కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. ఇట్టి అనుమతులను ఆమోదించడం కోసం ఏవో సురేందర్ రెడ్డి బాధితుని వద్ద నుండి 30 వేల రూపాయలను డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన అధికారులు గురువారం వినియోగదారుడు అధికారి సురేందర్ రెడ్డికి నగదు రూపేనా డబ్బులు చెల్లిస్తుండగా ఏసీబీ అధికారులు ప్రత్యక్షంగా పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లపై ఉన్న అధికారి వేలిముద్రలను సేకరించి నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. అవినీతి నిర్మూలించడానికి మీ దృష్టికి వచ్చిన అంశాలను 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, 9440 446106, వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని ఏసీబీ అధికారులు తెలిపారు.

# తాండూర్‌లో మాఫియా రాజ్యం...

- అధికారులకు భద్రత కరువు
- చక్రాల కింద తొక్కేస్తే అడ్డెవ్వరు అధికారులకు బాహాటంగా మాఫియా హెచ్చరిక
- అక్రమాలను అడ్డుకుంటే బెదిరింపులు
- పరోక్షంగా మాఫియాకు కొందరు అధికారుల అండదండలు
- సీఎం సొంత జిల్లాలో వరుస సంఘటనలు





**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** సీఎం సొంత జిల్లాలో మాఫియా రాజ్యమేలుతోంది. ఇసుక.ఎర్ర మట్టి. నాపరాయి. అనుమతి లేకుండా అక్రమ రవాణా జరుగుతుంది. కొందరు అక్రమార్కులు రాయల్టీ ఎగ్గొట్టి జోరుగా అక్రమ రవాణా పాల్పడుతున్నారు. అక్రమ రవాణాకుచక్ పెట్టాలని సీఎం ఆదేశిస్తే అక్రమ రవాణా ను అడ్డుకోబోయిన అధికారులను చక్రాల కింద వేసి తొక్కిస్తామని బాహటంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. అడ్డుకోబోయిన అధికారిని లారీ తో ఢీ కొట్టి గాయపరిచారు. ఇలా వరుస సంఘటనలు సీఎం సొంత జిల్లా వికారాబాద్ లోని తాండూరు నియోజకవర్గంలో జరుగుతున్నాయి వివరాల్లోకి వెళితే... సెకండ్ దుబాయిగా పిలువబడే తాండూరులో అక్రమ దందా జోరుగా సాగుతుంది. ఎర్ర మట్టి ఇసుక నాపరాతి ఖనిజ సంపద తాండూర్ ప్రాంతంలో అధికంగా ఉన్న కారణంగా అక్రమార్కులు అక్రమంగా వీటిని రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా నాపరాతిని తరలిస్తున్న లారీలను పట్టుకుని పెనాల్టీ వేయడానికి ప్రయత్నించిన మైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ మహిళా అధికారి నిర్మలపై మాఫియా బెదిరింపులకు పాల్పడింది. ఇప్పటిదాకా రాయల్టీ అడిగిన నలుగురు అధికారులను లారీ చక్రాల కింద వేసి తొక్కించాం... ఇప్పుడు రాయల్టీ అడిగి లారీలను సీజ్ చేస్తే 5వ వ్యక్తిగా నిన్ను తొక్కిస్తామని మాఫియా బాహటంగానే హెచ్చరించారు. మైనింగ్ ఏడి సత్యనారాయణ రాయల్టీ ఇన్స్పెక్టర్ నిర్మల తెలిపిన ప్రకారం గౌతాపూర్ చెక్ పోస్ట్ వద్ద రాయల్టీ ఎగ్గొట్టి అక్రమంగా నాపరాతిని తరలిస్తున్న 11 లారీలను పట్టుకున్నారు. ఈ క్రమంలో మల్కాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యకాంతరెడ్డినీ లారీతో ఢీ కొట్టిన కారణంగా తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. మల్కాపూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ అనిల్ ఆపరాతిని తీసుకొని కరణ్ కోట్ మీదుగా పరారీ కావడానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న రాయల్టీ ఇన్స్పెక్టర్ నిర్మల లారీని పట్టుకోగా ఇప్పటికీ రాయల్టీ అడిగిన నలుగురిని చక్రాల కింద వేసి తొక్కించామని అడ్డు తప్పుకోకపోతే లారీ చక్రాల కింద వేసి తొక్కేస్తామని మహిళ అధికారిని నిర్మలను మాఫియా బాటంగా హెచ్చరించారు. విషయమై కరణ్ కో ట్ పోలీసులకు సమాచారం అందించడంతో వారు లారీ డ్రైవర్ లారీని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుకున్నారు. ఈ సంఘటనపై కేసు కాకుండా బడా బాబులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మైనింగ్ హైదరాబాదు రేంజ్ డైరెక్టర్ గోవిందరాజు తాండూర్ మైనింగ్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మైనింగ్ అధికారులను బెదిరించి గాయపరిచిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. దీంతో మైనింగ్ అధికారులను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కరణ్ కోట ఎస్సై విట్టల్ రెడ్డి తెలియజేశారు. ఇదిలా ఉంటే తాండూర్ మండలం వీరిశెట్టిపల్లి గ్రామం నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న విషయాన్ని 100 డయల్ కు సమాచారమిచ్చారని కారణంగా ఫిరంగి జర్నప్ప అనే వ్యక్తిపై అర్ధరాత్రి ఇంటికి వెళ్లి ఇసుక మాఫియా దాడి చేసింది. అగ్గనూరు మాజీ సర్పంచ్ బీమప్ప ఆధ్వర్యంలో ఈ దాడి జరిగినట్లు బాధితుడు కరెంటు కోట పోలీసులకు ఫిర్యాదు చేసాడు. అక్రమాల గురించి 100కు డయల్ చేస్తే పేరు గోప్యంగా ఉంచుతామని పోలీస్ శాఖ పదేపదే చెప్పుకొస్తున్న 100 డయల్ కు సమాచారం ఇచ్చిన వ్యక్తి సమాచారాన్ని మాఫియా కు అందించిన కారణంగా వారు దాడి చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై సర్వత్ర విమర్శలు వచ్చాయి. కొందరు అధికారులు అక్రమార్కుల తో చేతులు కలిపిన కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని బాధితులు వాపోతన్నారు. అలాగే బషీరాబాద్ మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పై దాడి జరిగింది. ఇలా వరుస సంఘటనలు తాండూర్ నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్నాయి. నీతి నిజాయితీగా పనిచేస్తే ఉద్యోగస్తులకు భద్రత కరువైందని భయం గుప్పెట్లో విధులు నిర్వహించుకోవలసిన పరిస్థితి నెలకొందని వారు ఆందోళన చెందుతున్నారు. అక్రమంగా రవాణా చేసే మాఫియాకు చెక్ పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన నేపథ్యంలో అధికారులంతా రెట్టింపు ఉత్సవంతో అక్రమార్కుల భరతం పట్టడానికి నడుంబిగించారు. ఈ క్రమంలోనే దాడులు బెదిరింపులు వాటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇవి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాలో జరగడం గమనార్హం...

## విద్యార్థుల ప్రతిభాపాటవాలు అభినందనీయం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కృష్ణ, మార్చి 27 (జనం సాక్షి) :** విద్యా కదంబంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభా పాటవాలు అభినందనీయం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన జిల్లా విద్యా కదంబంలో జిల్లాలోని 33 కాంప్లెక్స్ లను ఎంపిక కాబడిన పాఠశాలలు యంగ్ ఆరేటర్స్ కబ్ , ఆంగ్ల పఠనం, గణిత సామర్థ్యాల ప్రదర్శన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ పాఠశాలలను ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించిఅభినందించారు.ఈ సందర్భంగా కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సోలార్ సిస్టమ్ 3డి మోడల్ ను, యంగ్ ఆరేటర్స్ క్లబ్ లో ప్రదర్శనను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థుల జానపద నృత్యాన్ని తిలకించి, విద్యార్థులతో మాట్లాడి వారిని మెచ్చుకొని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజు, ఏయంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు రాజేంద్ర కుమార్, శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, భానుప్రకాశ్ యంఈఓలు కాంప్లెక్స్ అధికారులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అలోకిత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మోటార్ వాహన చట్టం అనుసరించి వాహనాలు నడపాలి

- జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి రజని




**వనపర్తి క్రైమ్, మార్చి 27 (జనంసాక్షి) :** మోటార్ వాహన చట్టం అనుసరిస్తూ అన్ని జాగ్రత్తలను పాటిస్తూ వాహనాలను నడపాలి అని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు.గురువారం వనపర్తి మండలంలో చందాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు మైనర్లకు నడపడానికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై, క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు. మైనర్లు వాహనాలు నడిపినప్పుడు జరిగిన ప్రమాదంలో ఇతరులు మరణిస్తే యజమానులపై హత్య కేసులు నమోదవుతాయని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి ,ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో ,విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య ,ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## వసతి గృహాలను సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారులు



**కొడంగల్, మార్చి 27 (జనం సాక్షి) :** వసతి గృహాలను జిల్లా సంక్షేమ అధికారులుకొడంగల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఎస్సీ,ఎస్టి,బీసీ బాలుర,బాలికల వసతి గృహాలను జిల్లా సంక్షేమ అధికారులు మల్లేశం,కమలాకర్ రెడ్డి సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు.విద్యార్థులు ముఖ్యంగా భౌతిక శాస్త్రం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ నేటి సమాజానికి ఉపయోగపడే తీరును వివరించాడు. దీనితోపాటు వసతి గృహాలలో జరిగిన మైనర్ రిపేర్ లు.పెయింటింగ్ పనుల పురోగతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.రూ.5 కోట్ల నిధులతో జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల నూతన కలెక్టరేట్ సముదాయం వెనక వైపు స్థలంలో జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్‌తో కలిసి కలెక్టర్ సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించి, నిర్ణీత సమయంలోపు నిర్మాణ పనులను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, పీఆర్ ఈఈ హీర్యా నాయక్, ఏ. ఈ ధర్మరాజు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనానికి తనిఖీ చేసిన ఎంఈఓ



**మల్దకల్, మార్చి 27 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఎల్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం భోజన సమయములో ఎంఈఓ సురేష్ సందర్శించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న బోజనమును నిర్వహించాలని, వారానికి మూడు గుడ్లు తప్పనిసరిగా విద్యార్థులకుఅందజేయాలని వంట ఏజెన్సీని ఆదేశించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సక్రమంగా అందించాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఇప్పటికే పాల్వాయి గ్రామంలోని వంట ఏజెన్సీ తొలగించడం జరిగింది అని ఆయన అన్నారు.

## మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు ప్రతిపాదన

- మహిళ సంఘాల ద్వారా వరి ధాన్యం
- కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- తాండూరులోని గొల్ల చెరువు ప్రక్షాళనకు సహాకారం అందించాలి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, మార్చి 27 (జనంసాక్షి) :** నియోజకవర్గంలో మైనార్టీలు అత్యధికంగా ఉన్నారని వారి కోసం మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. గురువారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకవచ్చారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో మహిళ సంఘాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని గుర్తుచేశారు. ఇందులో భాగంగా తాం డూరు నియోజకవర్గంలో మహిళ సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రస్తావించారు. వారి ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, మహిళ సంఘాలు కూడా బలోపేతం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా తాండూరులోని గొల్ల చెరువును ప్రక్షాళనకు సహాకారం అందించాలని కోరారు.సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరిన వసతులు, సమస్యలపై సంబంధిత శాఖల మంత్రులు సానుకూలంగా స్పందిస్తున్నారు. మరోవైపు తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమంపై మనోహర్ రెడ్డి చూపిస్తున్న చొరవకు పార్టీ నేతలు, అభిమానులు ఫిదా అవుతున్నారు. మనోహరన్న మంచి నాయకుడు అని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డాక్టర్ వీరమనేనికి ఆక్స్‌ఫర్డ్ 'విజనరీ మెంటర్ అవార్డ్'




**హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) :** ప్రఖ్యాత వాస్తు నిపుణులు డాక్టర్ వేణుగోపాల్ రావు వీరమనేని లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన 13వ వరల్డ్ లీడర్స్ సమ్మిట్ లో ప్రతిష్ఠాత్మక వాస్తు శాస్త్ర, ఆధ్యాత్మిక నాయకత్వంలో విజనరీ మెంటర్ అవార్డు వరించింది. ఈ అవార్డును ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ లిబర్ల్యాండ్ అధ్యక్షుడు విట్ జెడ్లిచ్కా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీరమనేని మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ వరల్డ్ లీడర్స్ సమ్మిట్ లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఈ గుర్తింపు పొందడం ఎంతో ప్రత్యేకం అన్నారు. శాస్త్రవేత్తగా మంచి స్థాయిలో ఉన్నా.. మన ప్రాచీన శాస్త్రాలను ప్రోత్సహించేందుకు నా జీవితం అంకితం చేయాలని నిశ్చయించుకున్నానని తెలిపారు. ఈ గుర్తింపు మరింత ప్రేరణ ఇస్తుందన్నారు. వాస్తు, జ్యోతిష శాస్త్రంలోని అంతరార్థాలను మరింత లోతుగా పరిశోధించి, వీటి ద్వారా మానవాళికి శాంతి, సంపదను అందించగల సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడమే లక్ష్యమన్నారు. ప్రపంచం మన ఆధ్యాత్మిక సంపదను అంగీకరించాలని, మన శాస్త్రాలలోని అపారమైన జ్ఞానాన్ని గుర్తించాలని పేర్కొన్నారు.

# రెమ్యునరేషన్ చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం

- సర్వే పూర్తి చేసి 4 నెలలు ముగిసినా బకాయలు చెల్లించని ప్రభుత్వం
- పండగ రోజుల్లో సర్వే చేసిన ఫలితం శూన్యం
- 10వ తరగతి గత సంవత్సర మూల్యాంకన బకాయిలు చెల్లించాలి
- టీపీటీఫ్ సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్
- కలెక్టరేట్ ఎదురుగా టిపిటిఎఫ్ భారీ ధర్నా



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 27 (జనం సాక్షి) :** సమగ్ర కుటుంబ సర్వే విధుల్లో పాల్గొన్న సిబ్బందికి రెమ్యునరేషన్ చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, జాప్యాన్ని నిరసిస్తూ టీపీటీఫ్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిందన్నారు. ఈ సర్వే నిర్వహించడానికి ఉపాధ్యాయులను, ఇతర శాఖల ఉద్యోగులను ఎన్యూమరేటర్లుగా, సూపర్వైసర్లుగా నియమించి, 10000 రూపాయలు రెమ్యునరేషన్ ప్రకటించి 15 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిదన్నారు. ఉపాధ్యాయులు సెలవు రోజులు, పండగ రోజుల్లో కూడా కుటుంబ సభ్యుల అవసరాలను పక్కన పెట్టి సర్వే విధులను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్వే పూర్తి చేసి 4 నెలలు ముగిసినా ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించిన రెమ్యునరేషన్ అందించలేకపోవడం చాలా విచారకరమని అన్నారు. సర్వే సమయంలో సిబ్బందిని తీవ్ర వత్తిడికి గురి చేసి సర్వే చేయించుకుని వారికి ఇవ్వాల్సిన రెమ్యునరేషన్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం చేయడాన్ని టీపీటీఫ్‌గా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అదే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఐదు డిఎలను పెండింగ్ లో పెట్టడం సమంజసం కాదని అన్నారు. జిపిఎఫ్ బకాయిలు గత ఏప్రిల్ నుండి, టీఎస్ జిఎల్ఐ బకాయిలు 2023 సెప్టెంబర్ నుండి పెండింగ్‌లో పెట్టారని. అన్ని బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ సర్వే విధుల్లో పాల్గొన్న సిబ్బందికి వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత సంవత్సరం పదవ తరగతి మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కూడా ఇప్పటివరకు రెమ్యునరేషన్ అందలేదని అన్నారు. పిఆర్‌సి కమిషన్ రిపోర్ట్ తెప్పించుకుని వెంటనే సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సిన బిల్లులు పెద్ద మొత్తంలో పెండింగ్ పెడుతూ వస్తున్నారని. ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో పెద్దగా మార్పు రాకపోవడం శోచనీయమని అన్నారు. కనీసం ఉపాధ్యాయుల సరెండర్ బిల్లులు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు కూడా సమయానికి ఇవ్వకుండా రాష్ట్ర దివాలా తీసిందని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం చాలా విచారకరమని అన్నారు. టీపీటీఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వై. అశోక్ కుమార్ మాట్లాడుతూ 5 నెలల నుండి రెమ్యునరేషన్ ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఉద్యమ కార్యాచరణతో ముందుకు వచ్చిన టీపీటీఫ్ సంగారెడ్డి జిల్లా శాఖను అభినందిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నీ మార్చ్ నెలాఖరు లోగా చెల్లించాలని లేని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర పోరాట కార్యాచరణ కొరకు టీపీటీఫ్ చొరవ చూపుతుందని హెచ్చరించారు. ధర్నా అనంతరం ఏవో పరమేశం కు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, సుభాష్ బాబు, భాస్కర్, కమ్రుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శులు అశోక్, శ్రీనివాసా చారీ, జగన్నాథం వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, సిద్దేశ్వర్, సంతోష్ కుమార్, చంద్ర మోహన్, జనార్దన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్, గోపి కృష్ణ, శివశంకర్, నర్సింలు, సురేష్ కుమార్, గోవర్ధన్, సాయిలు, వర ప్రసాద్, సుదర్శన్ గౌడ్, వసీం, నళిని, తన్వీర్ ఫాతిమా, శ్రీనివాస్, ఆనందం, నర్సింలు, సాంబశివుడు, గంగరాజు, సామెల్, విట్ఠల్, శేఖర్ ప్రకాష్, బోర్గి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరుకు ట్రిబుల్ ఐటీ మంజూరు చేయాలి



- పార్లమెంట్‌లో కోరిన ఎంపి డికే అరుణ

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** పాలమూరు ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం తమ జిల్లాకు ట్రిబుల్ ఐటీ నీ ఏర్పాటు చేయాలని ఎంపి.డికె.అరుణ పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. గురువారం లోకసభలో ఆమె జిరో అవర్‌లో మాట్లాడుతు పాలమూరుకు ట్రిబుల్ ఐటీ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మా పార్లమెంట్ పరిధిలో అన్ని రకాల పరిశ్రమలు ఉన్నాయనీ వాటిల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు వందల మందిపని చేస్తున్నా రనీ సభ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పాలమూరు పార్లమెంట్‌లో ట్రిబుల్ ఐటి ఏర్పాటు చేస్తే మా పాలమూ రు ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. మాపాలమూరు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు ఇవ్వ గల్గుతామనీ అన్నారు. అంతే కాదు మా పార్లమెంట్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటదనిఅన్నారు. జాతీయస్థాయిలో విద్యార్థులు, ఉన్న తమైన స్థానాలు చేరేందుకు ఈ ఐఐఐటీలు ఎంతగానో ఉపకరిస్తాయనీ అన్నారు. జాతీయస్థాయిలో ఐటీ రంగంలో ఇన్నోవెటివ్స్ ఇంప్రూవ ర్మెంట్ చెందొచ్చనీ అన్నారు. ఐటీ రంగంలో ఉన్నతమైన లక్ష్యాలు సాధించొచ్చునీ అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ట్రిబుల్ ఐటీ మంజూరు చేయాలని కోరారు.

# జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పక్కాగా అమలు


- ఎస్సీ, ఎస్టీ చట్టాల అవగాహన గురించి సివిల్ రైట్స్ డే అమలు
- క్షేత్రస్థాయిలో బాధితులకు సత్వరన్యాయం జరిగే విధంగా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్పీ మెదక్ ప్రసన్నకుమార్, సంబంధిత విజిలెన్స్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం, తదితర అంశాలపై కమిటీ సభ్యులతో కలెక్టర్ చర్చించారు. నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే అమలు చేస్తున్నామని క్షేత్రస్థాయిలో కేసు పూర్వపరాలు పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.. ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని బాధితులకు పరిహారం అందించే విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. సబ్ డివిజన్ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాలు జరగాలని తెలిపారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల విషయంలో శరవేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# ట్యాక్స్ చెల్లింపుల్లో ఓటీఎస్‌కు గ్రీన్ సిగ్నల్

- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర ప్రజలు






**వనపర్తి బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి) :** ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణకు సంబంధించిన ఆస్తిపన్ను పై ప్రసంగించారు. ప్రజలకు భారం కలగకుండా బకాయి ఉన్న ఆస్తి పన్నును రాయితీ ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మున్సిపాలిటీ ఆస్తి పన్నుపై 2024 -25 ఆర్థిక సంవత్సరం వన్ టైం సెటిల్మెంట్ పన్ను వడ్డీ బకాయిలో 90 శాతం రాయితీ కల్పిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇంటి యొక్క అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రజలకు తెలియ జేశారు. ఈ యొక్క ఆస్తి పన్ను చివరి తేదీ మార్చ్ 31 వ తారీకు వరకు ఉంటుందని తెలిపారు. ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలు 90 శాతం రాయితీ కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి వనపర్తి నియోజకవర్గం తరఫునుంచి,మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్ట పాకుల మహేష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### వనపర్తి నియోజకవర్గం అభిరుద్దే ఎమ్మెల్యే ధ్యేయం

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై అహర్నిశలు ఆలోచిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముందుకెళు తున్నారు. గురువారం శాసనసభలో మాట్లాడిన ఆయన వనపర్తి నియోజకవర్గం లోని పెద్దమందడి మండలం వీరాయపల్లిలోని వేరుశనగ పరిశోధన కేంద్రానికి స్థలం కేటాయించబడి ఉందని పరిశోధన కేంద్ర నిర్మాణాన్ని వెంటనే పరిశించాలని ఆయన సభా దృష్టికి తీసుకువచ్చారు. రేవల్లి, ఏదుల, శ్రీరంగాపురం మండలాలలోని, తాసిల్దార్, కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని, ఈ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. విద్యాప్రతిక పేరొందిన వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థనకు స్పందించిన సంబంధిత శాఖ మాత్యులు వెంటనే వాటి మంజూరికి కృషి చేస్తామని పేర్కొనడం గమనార్హం.

# ఆహార ఉత్పత్తిలో అగ్రభాగాన భారతదేశం

- వ్యవసాయ రంగంలో ఉద్యోగ అవకాశాలు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, మార్చి 27 (జనంసాక్షి) :** భవిష్యత్తులో వ్యవసాయ రంగం అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని,ఆహార ఉత్పత్తిలో భారత దేశం అగ్రభాగాన నిలువుందని మాజీ వ్యవసాయశాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దగూడెం గ్రామంలో గల వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. రాబోవు కాలంలో మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని, ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని విద్యార్థినులకు భరోసానిచ్చారు అన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నేను వ్యవసాయ పక్షపాతినని, వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అన్నారు. అందుకోసం 20 ఎకరాల స్థలం కేటాయించి, అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని, కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు. విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని, లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, విజయ్ కుమార్, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, బాగ్యరాజ్, శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మేనేజర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** నారాయణపేట మున్సిపాలిటి మేనేజర్ మల్లికార్జున్ పన్నుల వసూలు పేరుతో వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ తాజా మాజీ కౌన్సిలర్ భర్త సి.హన్మంతు రావు గురువారం ఫిర్యాదు చేశారు. అధికారులు పన్నుల వసూలు పేరుతో ప్రజలను వ్యాపారులను వేధించడం సరికాదనీ పేర్కొన్నారు .ఆస్తి పన్ను కడతావా లేదా అంటు తమ బట్టల దుకాణంలో మేనేజర్ మల్లికార్జున్ నానా హంగామా సృష్టించారని షాపులో మికు ఏమీ కావాలో బట్టలు తీసుకోండి అంటు మున్సిపల్ సిబ్బందిని పురమాయించాదని షాపు మాజీ కౌన్సిలర్‌ది అని చెప్పినప్పటికీ కౌన్సిలర్ అయితే నాకేంటి ఏమి చేయాలో నాకు తెలుసు అంటూ వీరంగం చేస్తూ తన తమ్ముడి సెల్‌ఫోన్ వేయి రూపాయలు లాక్కొని పోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వం వత్తిడితో మున్సిపల్ అధికారులు వ్యాపారులు,ప్రజలతో పన్ను లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారనీ అన్నారు.పన్ను వసూలుకు బిజెపి వ్యతిరేకం కాదని అన్నారు.కానీ అధికారుల తీరే సరిగ్గా లేదని అన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ట్యాక్స్ చెల్లించ డం లేదని దుకాణాలను సీజ్ చేయడం సమంజసం కాదని మండిపడ్డారు.అధికారులు ప్రజలను,వ్యాపారులను వేదిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టొద్దు

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్ర చారం ఇతరుల మనోభావా లు దెబ్బతీసే విధమైన పోస్టు లు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతం హెచ్చరిం చారు.ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే విగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్, ఎక్స్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలోఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న,తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టు లు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మి న్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసు లు నమోదు చేయబడు తాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్ల పైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండా లని ఆదేశాలు ఇవ్వడం జరి గింది కావున ఈ తరహా నేర లకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసు లు నమోదు చేయాలని పోలీ సులకు సూచించారు.పోలీ సులు నిరంతరం 24/7 పరిశీ లిస్తుంటారని తెలిపారు. సోష ల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీసూచించారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి) :** యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఐకేపీ, పీఏసీఎస్, మిల్లుల యజమానులు, రవాణా సంస్థలతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు షెడ్, కూర్చోడానికి కుర్చీలు, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏదైనా సెంటర్లో మౌలిక సదుపాయాలు లేనిపక్షంలో కమిషన్ నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు.ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని, రైతులందరికీ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లులకు ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని, రవాణా సంస్థలు సకాలంలో లారీలను అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు.ఏ గ్రేడ్ వరికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 లు బొనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ద్వారా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం ధాన్యం గుర్తించేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తేమ శాతం 14 త్వరగా వచ్చేస్తుందని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని నిర్దేశించిన గోదాములు లేదా మిల్లు కు తరలించాలని సూచించారు. వచ్చిన ధాన్యాన్ని దింపుకొని వెంటనే ట్రక్ షీట్ పంపించాలని, ట్రక్ షీట్ ఆధారంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేరకు టార్పాలిన్‌లు, గన్ని బ్యాగులు, తేమ మిషన్లు, ధాన్యం తుర్పారబెట్టే యంత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఏప్రిల్ 1 నుండి జిల్లాలో కొన్ని చోట్ల వరి కోతలు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని అందువల్ల ఆ లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. వరి కోతల యంత్రాలు 19-20 మధ్యలో ఆర్.పి.యం ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఐకేపీ, పీఏసీఎస్ సభ్యులు, మిల్లుల యజమానులు ,రవాణా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాగును గుర్తించి మహిళకు అప్పగించిన పోలీసులు



**మక్తల్, మార్చి 27 (జనంసాక్షి) :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మహారాష్ట్ర ముంబాయికి చెందిన శోబమ్మ పసుపుల దత్తాత్రేయ స్వామి దర్శనానికి వచ్చింది. మక్తల్ బస్టాండ్ లో తన లగేజ్ బ్యాగ్ ను మర్చిపోయి ఆటోలో ఎక్కి వెళ్లగా కొంత దూరం వెళ్ళాక బ్యాగ్ చూసుకొని మళ్ళీ వచ్చి చూడగా బ్యాగ్ కనిపించకుండా పోయింది. అనంతరం మహిళ మక్తల్ పోలీస్ స్టేషన్లో బ్యాగ్ పోయిందని సమాచారం అందించగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు బ్లూ కోట్స్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్ నరేష్ లు బ్యాగులో సెల్ఫోన్ ఉన్నందున సెల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా బ్యాగును కనిపెట్టారు. గుడిగండ్ల గ్రామానికి చెందిన ఆశప్ప వద్ద బ్యాగ్ ఉందని గుర్తించి ఆ బ్యాగ్‌ను పట్టుకొని అందులో ఉన్న సెల్ ఫోన్, 4000/- డబ్బులను ఆమెకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. తన బ్యాగును తిరిగి తెచ్చి ఇచ్చినందున శోబమ్మ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక ప్రజా వేదికలో భారీ రికవరీ

- రికార్డులు సక్రమంగా నిర్వహించాలి
- మస్టర్లలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు
- డిఆర్డిఓ అడిషనల్ పిడి శిరీష



పెన్ పహాడ్ మార్చి 27 (జనంసాక్షి) :

మండలంలోని 29 రెవిన్యూ గ్రామాలకు గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణలో భాగంగా ఏప్రిల్ 01, 2023 నుండి 31 మార్చి 2024 వరకు చేపట్టిన 15వ విడత ఉపాధి హామీ సామాజిక ప్రజా వేదికలో ఉపాధి హామీ సిబ్బందిపై భారీ రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు 29 గ్రామాలకు సంబంధించిన సామాజిక తనిఖీ బృందం గ్రామాల వారీగా నివేదికను అధికారులకు అంశాల వారీగా చదివి వినిపించారు. ఆ సంవత్సరానికి గాను ఉపాధి కూలీల వేతనాలకు 8 కోట్ల 9 లక్షల 60 వేల 364 చెల్లించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మెటీరియల్ కు 6 లక్షల 15 వేల 998 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ సిబ్బంది ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లపై మాస్టర్ల నిర్వహణలో తేడాలు, కొలతల్లో సమతుల్యాలు, పాస్ ఆర్డర్లలో సంతకాలు, రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం వలన అందరికీ తెలిపి 39వేల పెనాల్టీని విధించినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా కూలీల సంతకాలు, అధికారుల సంతకాలు లేకుండా చెల్లించిన వేతనాలలో భాగంగా లక్ష 39 వేల 134 రూపాయాలు ఇదే సిబ్బందిపై రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్డిఓ అడిషనల్ పీడీ, డిప్యూటి సీఈవో శిరీష మాట్లాడుతూ ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలిపారు. మస్టర్ల నిర్వహణలో తేడాలు వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రణాళిక ప్రకారం పనులను కల్పించాలని ఒకరికి బదులు మరొకరిని పనులలో నియమించోద్దని మస్టర్లు దిద్దడం లాంటి చర్యలకు పాల్పడవద్దని, కూలీలకు విడివిడిగా పనులు కల్పించాలని గత సంవత్సరం టార్గెట్లు పూర్తికానందున ఈ వచ్చే నెల 10వ తారీకు లోపు సెలవు దినాల్లో కూడా అడిగినవారికి పనులు కల్పించాలని తెలిపారు. మాస్టర్లు నమోదు చేసిన తర్వాత వైట్నర్ వాడితే తీవ్ర మైన చర్యలు ఉంటాయని తెలిపారు. సేఫ్ మైంటైన్స్ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు. పనుల వద్ద మంచినీటి సౌకర్యం టెంటు సౌకర్యం గ్రామపంచాయతీ నుండి ఏర్పాటు చేయాలని దానికి బిల్లులను ఈజీఎస్ నుండి గ్రామపంచాయతీలకు అందించడం జరుగుతుందన్నారు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 10:30 వరకు పనులు నిర్వహించాలని కూలీలకు పీహెచ్సీల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని తెలిపారు. ఈనెల 31 లోపు ఇంకా మిగిలి ఉన్న లక్ష 85వేల వేతనాలకు సంబంధించిన పనులను ప్రతిరోజు కల్పించాలన్నారు. జిల్లాలో అన్ని మండలాల్లో 100 శాతం సామాజిక తనిఖీ పూర్తయినట్లు ఎస్ఆర్పి సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ అంబుడ్స్ మెన్ లచ్చి రామ్ నాయక్, విజిలెన్స్ అధికారి ఆశారాణి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, ఎస్ఆర్పి సాయిలు, ఏపీవో రవి, ఈసి మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఏక స్వామి, బుచ్చన్న, రామ్ కుమార్, వెంకటేష్, అనూష, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

## మొండి చింత కాలనీలో ఇబ్బంది పడుతున్న ప్రజలు

చేర్యాల (జనంసాక్షి) మార్చి 27:



చేర్యాల పట్టణంలోని మొండి చింత కాలనీ 8వ వార్డులో ఉన్న కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో కనీసం కనుచూపైన ఆ కాలనీకి లేక అక్కడ నివసిస్తున్న ప్రజలు పలు సమస్యలతో అవస్థలను వెళ్ళబోస్తు రోజులను గడుపుతున్నారు. ఆగిపోయిన మిషన్ భగీరథ పనులతో నీళు రాక రాకపోవడంతో అదే కాలనీలో ఉన్న బోరు నీటిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. గత కొద్ది రోజుల క్రింద ఆ కాలనీలో బోరు మోటారు చెడిపోయి నీళ్లు అంతంత మత్రంగానే రావడంతో,బోరు మోటారుకు దగ్గరలో ఉన్న రెండు మూడు ఇండ్లకు మాత్రమే నీళ్లు రావడం మిగతా ఇండ్లకు నీళ్లు రాక దాహా దుస్థితినీ కాలనీ ఎదుర్కొంటుంది. ఎండాకాలం తీవ్ర ఎండలతో నీరు లేక ప్రజలకు నీటి వసతి లేక ఇల్లును గడుపుకోలేక లబోదిబోమంటున్నారు. కాలనీలో ఉన్న వాటర్ ట్యాంక్ ను మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోక ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయ్యింది. వాటర్ ట్యాంకు లోపల శుభ్రం చేయక ఆ ట్యాంకులో నుండి వచ్చే నీరు మురుగు వాసనతో వస్తుండడంతో

ఆ నీటిని కాలనీవాసులు వాడటంతో అనారోగ్య పరిస్థితి ఎదుర్కొని దవాఖాన పాలవుతు న్నారు. కాలనీ మొదటి దారి నుంచి చివరి దారి

వరకు అక్కడక్కడ సిసి రోడ్లు వేసి మధ్య మధ్యలో వదిలేయగ, మిగిలిన దారిలో సిసి రోడ్లు వేయమని అధికారులకు మొరపెట్టుకున్న,మొర ఆలకించక కాలనీపై కనుకరించడం లేదు. కాలనీలోకి వెళ్లాలంటే

రహదారి రాళ్లురప్పలతో గుంతలతో నిలిచిపోయి అడ్డదిడ్డంగా ఉండటంతో వృద్ధులకు, వికలాంగులకు, వాహనదారులకు రవాణా సౌకర్యం సరిగ్గా చేయలేకపోతున్నారు. కొద్ది రోజుల క్రింద అదే కాలనీలో కుక్కలు ముగ్గురిపై దాడి చేయగా ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన కుక్కలపై తగు చర్యలు తీసుకోకపోవడంటీ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్య ధోరణిగా కళ్లకు కట్టినట్టుగా కనబడుతుంది.

# మైనార్టీలపట్ల ప్రభుత్వాల చిన్నచూపు

బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నేత షేక్ జహంగీర్

వనపర్తి,మార్చి27 (జనంసాక్షి):

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ముస్లీం మైనార్టీల పట్ల చిన్నచూపు చూపిస్తున్నదని బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నేత, వక్ఫ్ఆస్తుల పరిరక్షణ కమిటీ మాజీbసభ్యుడు షేక్ జహంగీర్ ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి మొండి చెయ్యి కూడా చూపిందని దుయ్యబట్టారు. రూ. 50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో మైనార్టీలకి కేవలం రూ.3350 కోట్లు కేటాయించడం చాలా అన్యాయం అన్నారు. గతంలో చేసిన కేటాయింపుల కంటే పెద్ద ఎత్తున కోతలు విధించి మైనార్టీల పట్ల బీజేపీకి ఎన్డీఏ ప్రభుత్వానికున్న అన్య మత వివక్షను చాటుకున్నారని విమర్శించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లో రూ.700 కోట్ల రూపాయల కోత విధించిందని, ఒక వైపు వక్ఫ్ భూములను డిజిటలైజ్ చేస్తామని చెప్తూనే, రెండోవైపు వక్ఫ్ బడ్జెట్ లో కోతలు విధించిందని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్ పై ఆవాజ్ రాష్ట్ర కమిటీకున్న అభ్యంతరాలను జబ్బార్ ఇలా వివరించారు. మైనార్టీ విద్యకు సంబంధించి ప్రస్తుత బడ్జెట్లో రూ.900 కోట్ల రూపాయల కోత విధించింది. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కోతలు విధించి మైనార్టీ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లింది. రాష్ట్రాల్లోని మైనార్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్లకు నిధులు సమకూర్చి, మైనారిటీ యువతకి, చిన్న వృత్తులు చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందజేయాల్సిన నేషనల్ మైనారిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నిధుల కేటాయింపులే లేవు. కేంద్ర ప్రభుత్వ స్కీములకు సంబంధించిన బడ్జెట్లో రూ.900 కోట్ల రూపాయల కోత విధించింది. అలాగే సామాజిక సేవలకు సంబంధించినటువంటి బడ్జెట్లో రూ.1200 కోట్ల రూపాయల కోత విధించింది. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన స్కీములను ఒకే గొడుగు కింద అమలు చేసే అంబరిల్లా స్కీమ్స్ సంబంధించిన బడ్జెట్లో కూడా రూ.1200 కోట్ల రూపాయల కోత విధించింది. మైనార్టీ సంక్షేమ బడ్జెట్ చూసినప్పుడు కోతలు, తగ్గింపులే కనిపిస్తున్నాయి. మైనార్టీ సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నది. తెలంగాణలో హిందూ, ముస్లింల సహృద్భావం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ,కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందని చెప్పారు. ఒకరినొకరు గౌరవించుకునే, సంస్కరించుకునే మంచి వాతావరణం ఉండేదని తెలిపారు.



గురుకులాలు ఏర్పాటు చేసి మైనారిటీ పిల్లల దశను మార్చారన్నారు. మైనార్టీ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దారని చెప్పారు.గత ప్రభుత్వంలో 2751 మంది విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్షిప్ ఇచ్చామని వెల్లడించారు. నాంపల్లి అనీస్ ఉల్ గుర్బా అనాథ శరణాలయానికి రూ.200 కోట్ల విలువైన 2 ఎకరాల భూమి ఇచ్చామని గుర్తుచేశారు. రూ.37 కోట్లతో ఆధునిక భవనాలు నిర్మించి ఇచ్చామని చెప్పారు. మైనార్జీ సంక్షేమానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా షాదీ ముబారక్ పథకం చేపట్టామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇమాం, మౌజమ్లకు నెలకు రూ.5 వేలు ఇచ్చామని చెప్పారు. మహమూద్ అలీని తెలంగాణకు తొలి డిప్యూటీ సీఎంను చేశారని వెల్లడించారు. వరంగల్కు తొలిసారి ముస్లింకు డిప్యూటీ మేయర్ ఇచ్చారని తెలిపారు. మొహబ్బత్ కా దుఖాన్ అంటూ కాంగ్రెస్ సర్కార్ మైనార్టీ పేదలపై విరుచుకుపడుతున్నదని విమర్శించారు. మూసీ వెంట మైనార్టీల ఇండ్లను కూలుస్తున్నదని మండిపడ్డారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని మోసం చేసిందన్నారు.

మైనార్టీ బడ్జెట్ రూ.4 వేల కోట్లు పెడతామని మోసం చేశారని, మైనార్టీలకు ప్రత్యేక సబ్ప్లాన్ తెస్తామని మాట తప్పారన్నారు.

ముస్లిం విద్యార్థులకు కేసీఆర్ ఉత్తమ విద్య అందించారని అన్నారు. లక్షల మంది మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారని చెప్పారు. విదేశీ చదువులకు రూ.20 లక్షల చొప్పున ఇచ్చారని తెలిపారు.

# నాటక రంగం పరిరక్షణకు కృషి చేయాలి



## మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ శివకుమార్

జడ్చర్ల, మార్చి 27 (జనం సాక్షి):

నాటకారంగా పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, అంతరిం చిపోతున్న నాటక రంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. గురువారం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ నవజ్యోతి కళానిలయం ఆధ్వర్యంలో చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కళాకారులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రాచీన కళలను కాపాడాలని, నాటక రంగా కళాకారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి కళాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు అయ్యన్న, దామోదర్, కృష్ణ, నరసింహులు, ప్రభు, సుదర్శన్,

దత్తు కుమార్, మహేశ్వర్, జనార్ధన్, కృష్ణారెడ్డి, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరామహిళా శక్తి

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 27 (జనంసాక్షి) :



మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరామహిళా శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లాకార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మెప్మాపి.డి. మారుతి ప్రసాద్ లతో కలిసి ఎ.పి.ఎం.లు, మండల సమాఖ్య నాయకులు, కార్యదర్శులు,సభ్యులు, ఆర్పిలు, సిఓలు, టి.ఎం.సి.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తిపథకం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సూక్ష్మ పరిశ్రమల క్రింద 5వేల 684 యూనిట్లు ప్రతిపాదించగా 90 శాతం గ్రౌండింగ్ జరిగిందని తెలిపారు. ఇందులోమొబైల్ ఫిష్, మిల్క్ పార్లర్లు, మేకలు, గొర్రెలు, కోళ్ళ పెంపకం ఇతర వివిధ రకాలవిభాగాలతో వ్యాపార రంగంలో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చిన్న వ్యాపారాలతోపాటు బోర్ డ్రిల్లింగ్, కుట్టు మిషన్లు, వ్యవసాయ డ్రోన్లు, ఫ్లయాష్ బ్రిక్, కుకూన్డ్ తయారీ, పౌల్ట్రీ షెడ్లు వంటి రంగాలలో అవకాశం కల్పించడం జరుగుతుందని, ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రుచికరమైన తెలంగాణ పిండి వంటల తయారీచేపట్టినట్లయితే శిల్పారామంలో ఒక స్టాల్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని తెలిపారు .స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవిత భీమా, ప్రమాద భీమా సౌకర్యాలను వినియోగించుకోవాలనితెలిపారు.



అనంతరం స్త్రీ నిధి పథకంలో మందమర్రి టౌన్ లెవల్ ఫెడరేషన్ సంస్థ రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచినందున సంస్థ సభ్యు లకు అవార్డు అందజేశారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి మూల్యాంకన గౌరవ భృతి పెంచాలి

జడ్చర్ల, మార్చి 27 (జనం సాక్షి)



పెరుగుతున్న ధరల ఆధారంగా 10వ తరగతి మూల్యాంకన భృతిని పెంచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఈఓ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మూల్యాంకనం రేట్లతో సరిసమానంగా 10వ తరగతి మూల్యాంకన రేట్లను పెంచాలని, ఇంటర్మీడియట్ 60 గరిష్టంగా 75 మార్కులు కానీ, 10వ తరగతి 80 మార్కులకు మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది కనుక తక్కువ వేతన వ్యత్యాసాన్ని సరి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత సంవత్సరం మూల్యాంకం చేసిన డబ్బులు ఇంతవరకు ఉపాధ్యాయుల ఖాతాలో జమ కాలేదని వెంటనే జమ చేయాలని కోరారు. మూల్యాంకన విధుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పదవీ విరమణ కు దగ్గరగా ఉన్న వారికి, గర్భస్థ మహిళా ఉపాధ్యాయులకు మినహాయింపు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయుడు,

రాష్ట్ర బాధ్యులు కర్ణాకర్ గౌడ్, జిల్లా కోశాధికారి రాజ్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పద్మనాభడు, శివ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 200 గజాలకు

## రూ. 20.33 కోట్లు ఎల్ఆర్ఎస్

జడ్చర్ల, మార్చి 27 (జనం సాక్షి):

ఎల్ఆర్ఎస్ చార్జి చూసి కంగుతిన్న యజమాని
25 శాతం రిబేట్ తీసేసిన తర్వాతే..
జడ్చర్ల మునిసిపాలిటీలో ఘటన

ప్రభుత్వం అమలు చేస్తున్న ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) చార్జీలు కోట్లలో రావడంతో సదరు ప్లాటు యజమాని కంగుతిన్న సంఘటన జడ్చర్ల మునిసిపాలిటీ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. జడ్చర్ల మునిసిపాలి టీలోని సర్వే నెంబరు 108 లోని 200 గజాల స్థలానికి 25% రిబేటుతో రూ.20,34,29,503 రెగ్యులరైజేషన్ చార్జీలు చెల్లించాలంటూ ఫ్రీ ఇంటిమేషన్ లెటర్ లో పొందుపరిచారు. అలాగే అదే సర్వే నెంబరులోని మరో 200 గజాల స్థలానికి చెందిన మరో ప్లాటుకు సంబంధించి 25 శాతం రిబేటుతో రూ. 20,50,06,090 రెగ్యులరైజేషన్ చార్జీలు చెల్లించాలంటూ ఇంటిమేషన్ లెటర్ ను జారీ చేశారు. సాంకేతిక సమస్యనా లేక మరే ఇతర కారణం అనేది తెలియక యజమాని ఆందోళనకు గురయ్యారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డిని వివరణ కోరగా సాంకేతిక సమస్యతో ఉంటుందన్నారు. మున్సిపాలిటీ కార్యాలయానికి ప్లాట్ల రిజిస్ట్రేషన్ పేపర్ లు తీసుకువచ్చి సంప్రదిస్తే రివైజ్ చేయిస్తామన్నారు. నిజానికి తమ 200 గజాల రెండు ప్లాట్లను ఇంటిమేషన్ లెటర్ లో 400 గజాల రెండు ప్లాట్లుగా చూపారని యజమాని వాపోయారు.

# కోస్గి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):



జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా స్థల సేకరణకు వచ్చిన అభ్యంతరాలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన గడువు 60 రోజులకు మరో వారం రోజులే గడువు ఉందని అంతలోపు అభ్యంతరాలను క్లియర్ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, ఆర్ అండ్ బి డి ఈ రాములు,కొస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.

# సీఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

- సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్‌నగర్, మార్చి 27 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం పంపిణి చేసేందుకు ఉగాది (మార్చి 30) న హుజూర్ నగర్ పట్టణంకు సీఎం విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని, పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు రేపటిలోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ క్యాంప్ ఆఫీస్ నందు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలుసూచనలు చేశారు. సన్నబియ్యం పంపిణి కోరకు లబ్ధిదారుల ఎంపిక చేసి సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్ఈడి స్క్రీన్ ప్రజలు తిలంకించె ప్రాంతాలలో పేట్టాలన్నారు. ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పోలీసు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజలకి కేజీకి 40 రూపాయల చొప్పున కొని దొడ్డు బియ్యం పంపిణి చేయటం వల్ల 8 వేల కోట్లు ఖర్చుపెట్టిన వాటిని ప్రజలు తినకుండా దుర్వినియోగం అయ్యాయని అందుకే ముఖ్యమంత్రితో కలిసి మాట్లాడి సన్న బియ్యం పంపిణి చేస్తే తింటారని అలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సన్నబియ్యం పంపిణి వల్ల తెలంగాణ రాష్ట్రములో 84 శాతం మందికి లబ్ది చేకూరుతుందని ప్రతి ఒక్కరు సన్నబియ్యం తింటారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజలు అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వేణుమాధవరావు, డి ఎస్ ఓ రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పీఎఫ్, ఈఎస్ఐ సకాలంలో చెల్లించాలి

- వారధి సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి) :** వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ క్రమం సకాలంలో చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని అన్నారు. ఇప్పటి వరకు 85 వేల 129 మంది ఉపాధి, ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. వారధి సొసైటీ ఆరు జిల్లాల పరిధిలో సేవలు అందిస్తోందని అన్నారు. సొసైటీలో ఉన్న ఉద్యోగులందరికీ సకాలంలో ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చెల్లించాలని సూచించారు. 2 వేల 997 మంది ఈ సంస్థ ద్వారా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ఏడాది 186 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల అవసరాల కోసం వారధి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు సంస్థ వార్షిక ఆదాయవ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సంస్థ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల దరఖాస్తుల గడువు మే 31

**గద్వాల నడిగడ్డ, మార్చి 27 (జనం సాక్షి) :** 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ ,ఎస్టీ,బిసి,మైనారిటీ విద్యార్థుల నుండి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు సమర్పించు తేదీని మార్చి 31 నుండి మే 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి. సరోజ ఒక ప్రకటనలో తెలిపారు.పోస్ట్ మెట్రిక్ చదువుతున్న ప్రస్తుత, రెన్యువల్ విద్యార్థులు తమ వివరాలను http://www.epass.cgg.gov.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థుల వివరాలను నమోదు చేయించాలన్నారు.

# సమస్యలను పరిష్కరించండి



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 27 (జనం సాక్షి) :** తమ సమస్యలను పరిష్కరించాలి అంటూ, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఆలేరు మాజీ ఎంఎల్ఏ డాక్టర్ కుడుదుల నగేష్ సారధ్యంలో, వినతి పత్రం సమర్పించారు. శాసనమండలిలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలను వివరించారు. మాజీ మంత్రులు రాజేశం గౌడ్, సుద్దాల దేవయ్య, నేరెళ్ల ఆంజనేయులు , మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ కుడుదల నగేష్, డాక్టర్ లింగయ్య, సత్యనారాయణ గౌడ్, చాడ వెంకటరెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కామాంధుడికి 27 ఏళ్ల జైలు శిక్ష విధించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు

**గుర్రంపోడు, మార్చి 27 (జనంసాక్షి) :** కామాంధుడికి 27ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నల్గొండ జిల్లా అదనపు సెషన్ మరియు ఎస్సి ఎస్టీ కోర్టు న్యాయమూర్తి రోజా రమణి గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే గుర్రంపోడు మండలం శాగాజిపురం గ్రామానికి చెందిన దళిత యువతి శశికళను 2019లో కనగల్ మండలం పర్వతగిరి కి చెందిన నల్లబోతు జగన్ పెళ్లి చేసుకుంటానని చెప్పి గర్భవతిని చేసి మోసం చేశాడు.దాంతో యువతి గుర్రంపోడు పోలీసులకు పిర్యాదు చేసింది.విచారణ చేపట్టిన పోలీసులు కోర్టుకి తగిన సాక్ష్యాధారాలు సమర్పించారు. వాదోపవాదాలు ముగిసిన అనంతరం కోర్టు గురువారం తీర్పుని వెలువరించింది. అత్యాచారం చేసినందుకు పదేళ్ళు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమాన,దళిత యువతిని మోసం చేసినందుకు పదేళ్ళ జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా, దళిత యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసినందుకు గాను మరో ఏడేళ్ళు జైలు శిక్ష, వెయ్యి జరిమానా మొత్తంగా 27 ఏళ్ల జైలు శిక్ష, 3వేల రూపాయల జరిమానా విధించారు.

# 25 శాతం రిబెట్‌తో ప్లాట్ల క్రమబద్దీకరణకు మూడు రోజులే అవకాశం



**గద్వాల నడిగడ్డ, మార్చి 27 (జనం సాక్షి) :** ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమే ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోనాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

# కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

- పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 27 (జనం సాక్షి) :** కేంద్రంలో ఓ బి సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సభలో ప్రసంగిస్తూ 58 కేంద్ర మంత్రిత్వ శాఖల తోపాటు ప్రభుత్వంలో 93 విభాగాలు ఉన్నప్పటికీ నేటికీ క్షేత్ర స్థాయిలో ఓబిసి ల కు సంక్షేమ అభివృద్ధిని నోచుకోవడం లేదని, ప్రత్యేక విభాగం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టి, మైనారిటీ,మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి అని, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు ఇతర తక్కువ ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నట్లు గుర్తు చేశారు. ఇటీవల మత్స్యకార, సహకార శాఖను ఏర్పాటు చేశారని, జనాభాలో 56 శాతం ఉన్న బీసీ ల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సమర్థనీయం కాదు అన్నారు. కేంద్ర స్థాయిలో ఉపాధి, విద్య స్థానిక సంస్థల ఎన్నికలలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయి అని వివరించారు. జాతీయ స్థాయిలో బిసి కమిషన్, బిసి కార్పొరేషన్ ఉన్నప్పటికీ ఇటీవల బిసి పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పడింది. రిజర్వేషన్లు, ఇతర సమస్యలపై అనేక చట్టపరమైన వివాదాలు ఉన్నాయి అన్నారు. రిజర్వేషన్లకు సంబంధించి అనేక సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి అని పేర్కొన్నారు.

# బంగారు గొలుసుల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు




**కల్లూరు, మార్చి 27 (జనం సాక్షి) :** ఖమ్మం జిల్లా లోని కల్లూరు సత్తుపల్లి మండలాల పరిసర ప్రాంతాల్లో బంగారు గొలుసుల దొంగతనాలుకు పాల్పడుతున్న మూడు రమేష్ అనే నిందితుడిని కల్లూరు పట్టణ పరిధిలోని కప్పల బంధం రహదారి ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న తరుణంలో పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో కల్లూరు ఏసీపి రఘు, రూరల్ సీఐ ముత్తు లింగయ్య, స్థానిక ఎస్సై డి హరిత కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పలు ప్రాంతాల్లో జరిగిన బంగారు గొలుసుల దొంగతనానికి సంబంధించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టడం జరిగింది అన్నారు. ఈ క్రమంలోనే కల్లూరులో నిందితుడు రమేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో ముద్దాయి గణేష్ కోసం కల్లూరు పోలీస్లు గాలింపు చర్యలు చేపట్టినారు. సిసిఎస్ ఖమ్మం వారి సహకారం తో గొలుసుదొంగలని పట్టుకొనుటలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగయ్య , స్థానిక ఎస్సై హరిత ,కల్లూరు పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డ్ లు అందజేసినట్లు ఏసిపి తెలిపారు.

## గంటల వ్యవధిలో దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

- 3 ద్విచక్ర వాహనాల స్వాధీనం



**గంభీరావుపేట, మార్చి 27 (జనం సాక్షి) :** గంభీరావుపేట మండల కేంద్రంలోని జగదాంబ తండ గ్రామానికి చెందిన బాధావత్ గోపాల్, నిన్న అనగా నిన్నటి రోజున రాత్రి 8 గంటలకు పనులు ముగించుకొని అతని కోళ్ల ఫారం లోపల ,తన బైకును ఉంచి గేటు తాళం ,వేసి మరల ఉదయం అనగా గురువారం ఉదయం 5 గంటలకు లేచి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు తన 30000, విలువగల బైకును ఎత్తుకు వెళ్ళినారని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి సాక్షులను విచారించిన అనంతరం గురువారం పగలు వాహనాలు తనిఖీ చేస్తుండగా , బండితో నిందితుడు అయినా మహమ్మద్ మునీర్ ,తండ్రి పేరు మొహమ్మద్ గౌస్ వయస్సు 37 సంవత్సరాలు కామారెడ్డి పట్టుకోవడం జరిగింది. గంభిరావుపేట మరియు కామారెడ్డి కి చెందిన మరో 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగింది. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం వ్యవహరించిన ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పిసి బాల శ్రీనివాస్‌ను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు.

## విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి



**నల్గొండ బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు బోధించారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటుచేసిన నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల,కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. గణితం, సైన్స్, సోషల్, హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టులపై వివిధ రకాల ప్రశ్నలను అడిగారు. సరైన సమాధానాలు చెప్పిన పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని బోధించారు.

# నిరుద్యోగులను వికసింపజేసే రాజీవ్ యువ వికాసం


- బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 27 (జనం సాక్షి) :** నిరుద్యోగుల జీవితాలను వికసింపజేసేందుకే ,రాజీవ్ యువ వికాసం పథకం అని,బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అర్హత విధి విధానాలను వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసిందని పేర్కొన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల అర్హతలు వయోపరిమితి వార్షిక ఆదాయం,యూనిట్లకు ఇచ్చే రాయితీలు, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం, వంటి పలు అంశాలను వివరించారు. నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన కోరారు. 50 వేల యూనిట్ కు 100శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మిగతా యూనిట్లకు 70 శాతం నుండి 90 శాతం వరకు రాయితీ ప్రకటించిందని, రాయితీ మొత్తం పోను మిగతా దాన్ని లబ్ధిదారుల వాటాగా బ్యాంకు అప్పుగా అందజేస్తున్నట్లు వెల్లడించారు.

## పోచంపల్లి ఇక్కత్ హ్యాండ్‌లూమ్‌లో జరుగుతున్న నకిలీని నివారించండి

- కేంద్ర జౌళి శాఖ మంత్రికి సమస్యల పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 27 (జనం సాక్షి) :** పోచంపల్లి ఇక్కత్ హ్యాండ్ లూమ్ ల జరుగుతున్న నకిలీని నివారించాలని ,కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ వ్రాశారు. తెలంగాణ రాష్ట్రంలోని 30,000 వేల చేనేత వస్త్రాల లో, 15,000 వేల చేనేతలు పోచంపల్లి ఇక్కత్ చీరలను ఉత్పత్తి చేస్తున్నాయి అని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 50,000 వేల కుటుంబాలకు జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. 2000 సంవత్సరం నుంచి నకిలీ (డూప్లికేట్) చీరలు, వస్త్రాల తయారీ మొదలైంది అని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి పోచంపల్లి ఇక్కత్ చేనేత మార్కెట్ ను ఈ నకిలీ చీరలు వెదజల్లుతున్నాయి అన్నారు. పోచంపల్లి చుట్టుపక్కల 40 గ్రామాల్లో సుమారు 15,000 వేల చేనేత వస్త్రాలు రూ. 1,000 కోట్లు. ఇందులో కొన్ని షేర్ల ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కత్ చీరల డూప్లికేషన్ వల్ల పోచంపల్లి మార్కెట్ దెబ్బతింటుంది. చేనేత కార్మికుల జీవనోపాధి పోతుంది. రూ. 10,000 వేల విలువైన పోచంపల్లి చేనేత పట్టు చీరను రూ.600 లకు మాత్రమే నకిలీ చేయవచ్చు. దీంతో పోచంపల్లి లోని నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు తయారు చేసిన డిజైన్లను వారం రోజుల్లోనే మిల్లు యజమానులు కాపీ కొట్టి మార్కెట్లలో డూప్లికేట్ ఇక్కత్ చీరలను ప్రవేశపెడుతున్నారు అని,దీంతో అసలు పోచంపల్లి పట్టు, కాటన్ చీరలకు డిమాండ్ తగ్గింది వివరించారు.

## స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



**నల్గొండ బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలు,పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్,పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకెపి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని,కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని,కమిషన్ మొత్తాన్ని 10 శాతం జిల్లా సమాఖ్యలు,90 శాతం గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని,గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని,భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు,రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు.యుడిఐడి నంబర్లు, సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# జిల్లాలో 25 కోట్ల సిఎస్ఆర్ నిధులతో వివిధ అభివృద్ధి పనులు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 27 (జనం సాక్షి) :** 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 25 కోట్ల సిఎస్ఆర్ నిధుల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సిఎస్ఆర్ నిధుల వినియోగం పనుల పురోగతిపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రిలో అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల మెరుగు కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం ప్రహరీ గోడల నిర్మాణం మంచినీటి సరఫరా సదుపాయాల కల్పన, ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన అధునాతన పరికరాల కొనుగోలు ఆసుపత్రుల భవనాల మరమ్మత్తులు పేషంట్ల అదనపు బెడ్ల ఏర్పాటు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి చిన్నారుల కోసం బొమ్మల ఏర్పాటు భవనాలకు పెయింటింగ్ పరిశుభ్రత వాతావరణం కల్పించడం తదితర అవసరాల కోసం సిఎస్ఆర్ నిధులు జిల్లాలో కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లాలోని పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కేటాయింపు చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 27 (జనంసాక్షి)**



వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో,ఎంపీడీవో,పోలీస్ స్టేషన్,ఇతర ప్రభుత్వ కార్యాలయాల అవసరం అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు వీటికి నిధులు కేటాయించాలి అని కోరారు.

**పోలీస్ శాఖ బలోపేతానికి నిధులు కావాలి**

వేములవాడలో మోడల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.మహిళా భద్రతను పెంపొందించేందుకు వేములవాడలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి**

నియోజకవర్గంలో రోడ్డు విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని వీటిలో మోహన్ రావు పేట నుండి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, తంగ్రియాల నుండి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మించాల్సిన అవసరమన్నారు.ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ఈ-చాలన్ విధింపు



కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 27 (జనం సాక్షి) :**

ట్రాఫిక్ నియమాలు పాటించని వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ఈ-చాలన్ విధింపు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరం నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం:యం. రాజేష్ చంద్ర,జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉన్న కమాండ్ కంట్రోల్ ను గురువారం సందర్శించి సిబ్బంది ఏ విధంగా ఈ- చలాన్ వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల అన్నిటి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేయడం జరిగిందని ఈ యొక్క కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తమ యొక్క వాహనాలపై ఉన్న ట్రాఫిక్ ఈ- చాలన్స్ ను వెంటనే చెల్లించాలని కోరారు.జిల్లా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఎస్పి సూచించారు.ఇకపై ప్రతి వాహన దారులు కూడా స్వతహాగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటిస్తూ అదేవిధముగా పరిమితి వేగమును మించకుండా ప్రయాణం
చేస్తూ సురక్షితముగ గమ్యములకు చేరే విదముగా ప్రయాణించగలరు. ఇలా చేసినచో తనతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చేసినవరము అవుతామని తెలియజేశారు.



## కోమురం భీమ్ కాలనీలో సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :**

రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గురువారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లాకేంద్రంలో ఉన్న కొమురం భీమ్ కాలనీలో పర్యటించారు. ఈ మేరకు కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసి గిరిజనులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో పర్యటించిన చైర్మన్ కు కాలనీవాసులు కాలనీలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమకు న్యాయం చేయాలని తమ గోడు వెళ్లబోసుకున్నారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ అదివాసుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కాలని సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని వారికి తెలిపారు. ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు ముందుంటుందన్నారు. కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించేవిధంగా కృషి చెయ్యడం జరుగుతుందని కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమం లో కమిషన్ సభ్యులు నీలాదేవి,ప్రవీణ్, జిల్లా శంకర్,లక్ష్మినారాయణ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,అర్డిఓ వినొద్ కుమార్,తహసీల్దారు ఎస్సీ డిడి సునీత, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,చుంచు రాజేందర్, బ్యాగరి వేణు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా పాలన యంత్రాంగానికి మంచి పేరు తెస్తాం



**జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జేఏసీ నాయకులు**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి)**

: రాష్ట్ర టీజీఈ జేఏసీ ఆదేశానుసారం నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా టిజిఇజేఏసీ స్టీరింగ్ కమిటీ జెఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని మర్యాదపూర్వకంగా చాంబర్లో కలిసారు. ఈ క్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పలు సమస్యలు ప్రస్తావించి సమస్యల సాధనకు జిల్లా కలెక్టర్ సహకారం అందించాలని కోరడం జరిగింది. జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ నాయకులను పరిచయం చేస్తూ అదేవిధంగా ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలపై మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు పరుస్తామని జిల్లా అభివృద్ధిలో ముందుండి తాము భాగస్వాములు అవుతామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా పాలన యంత్రాంగానికి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో మాకు ఏమైనా ఆటంకాలు ఏర్పడితే మా ఉద్యోగుల న్యాయపరమైన చిన్న, చిన్న సమస్యలు తమరు దృష్టికి తీసుకువస్తామని తెలుపగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు గాను జిల్లా కలెక్టర్ కి జేఏసీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ కమిటీ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, జేఏసీ కమిటీ కో చైర్మన్ లు కరుణాకర్ రెడ్డి, కట్టా రవీంద్రా చారి, తూముల తిరుపతి, పెద్ది విజయ్, ముల్కలకుమార్, శశిధర్ శర్మ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోటా రామస్వామి, మోసం అంజయ్య, పెన్యాల కేశవరెడ్డి, ఖాజా మంజూర, గోనె శ్రీనివాస్, గంప చంద్రశేఖర్, కోశాధికారి సంఘం లక్ష్మణరావు కార్యదర్శులు, బిక్షపతి, జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ముందస్తు అరెస్టులు

**పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్**

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 27 :**



రాజకీయాలలోకి వచ్చి గ్రామ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని ఉద్దేశంతో సర్పంచ్ లుగా పోటీ చేసి లక్షల్లో అప్పులు తెచ్చి ఉన్న భూమిని ఆడవారి బంగారాన్ని కుదవ పెట్టి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాక ఎంతోమంది పరువు కోసం, తెచ్చిన అప్పులు కట్టలేదని గ్రామంలో పరువు పోతుందని ఆత్మహత్యలు చేసుకున్నారు. గత ప్రభుత్వం పెండింగ్ బిల్లులను పూర్తి చేయకపోవడంతో ఇప్పటి ప్రభుత్వమైన పెండింగ్ బిల్లులను పూర్తి చేస్తుందని నమ్మకంతో ఉంటే ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు అందుకే మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండు చేస్తూ గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపును ఇవ్వగా చేర్యాల మండల సర్పంచ్ లను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది అని చేర్యాల మండలం సర్పంచులు ఫోరం మాజీ అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి అన్నారు. అరెస్ట్ అయిన వారిలో పలు గ్రామాల సర్పంచులు ఉన్నారు.

## కలెక్టర్ సారు..న్యాయం చేయండి

**పాపన్నపేట,మార్చి 27 (జనంసాక్షి):**



నకిలీ కుల ధ్రువీకరణ పత్రం తో ఆమె మెదక్ జిల్లాలో ఉద్యోగం సాధించిందని..అర్హుడైనా నవాజ్ ఉపాధ్యాయ ఉద్యోగం కోల్పోయానని అన్నారు.వివరాలలోకి వెళితే..మహమ్మద్ నవాజ్ గ్రామం కొత్త లింగాయిపల్లి గ్రామం,పాపన్నపేట మండలం కు చెందిన వాడు.న్యాయం కోసం ఆయన జిల్లా విద్యాధికారి రాధాకిషన్,ఆర్డీవో రమాదేవి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,టేక్మాల్ ఎమ్మార్వో తులసి రాం నాయక్ కు ఇలా అధికారులకు పలు మార్లు వినతిపత్రాలు అందజేశారు.కాగా..ఈ కుల ధ్రువీకరణ పత్రం అధికారులకు సమర్పించి 2024 లో ఎస్ జిటి ఉద్యోగం పొందిన దూదేకుల సనా బేగం తండ్రి దూదేకుల హనీఫ్ గ్రామం తంప్లూర్,మండలం టేక్మాల్ మండలం కు చెందినది.దూదేకుల సన బేగం బీసీ - బీ కులానికి చెందినది అని ఈ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం నకిలీ బీసీ - ఈ కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ తో ఉద్యోగం పొందిందని బాధిత అభ్యర్థి మహమ్మద్ నవాజ్ తెలిపారు.ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో అధికారులకు వినతిపత్రం సమర్పించిన న్యాయం జరగడంలో జాప్యం జరుగుతుందన్నారు.అధికారులు సత్వరమే ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

# టీజీఇజెఏసి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఖమ్మం (జనంసాక్షి):**

టీఎన్జీవోస్ భవన్ లో గురువారం ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముజామిల్ ఖాన్ హాజరయ్యారు. రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి, స్వీయ క్రమశిక్ష ణకు ఉత్తమ సమయంగా భావిస్తారని సమాజంలో కృతజ్ఞత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేద ప్రజలను ఆదుకోవడా నికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని ముజామిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం జిల్లా జేఏసీ ఇటు వంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పెంపొందించే విధంగా కృషి చేస్తున్నం దుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీఇజెఏసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీ నర్ కస్తాల సత్యనారాయణ కో చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు, పారుపల్లి నాగేశ్వరరావు, టీఎన్జీ వోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజీటిఎస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,, లెక్చరర్స్ అసోసి యేషన్ సంఘం కృష్ణార్జు నరావ్ ,సురేష్, వాసిరెడ్డి శ్రీనివాస రావు, తెలంగాణ వసతి గృహ సంక్షేమాధికారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం బిక్కు, కోడి లింగయ్య, డ్రైవర్ల సంఘం వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.




## సరస్వతీ పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

**భూపాలపల్లి, మార్చి 27 (జనం సాక్షి):**



సరస్వతీ పుష్కరాల పనులు వేగవంతం చేయాలని ల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయడం కోసం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రతివారం జరుగుతున్న పుష్కరాల పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు విఐపి పుష్కర ఘాట్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ లో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటుతో పాటు గోదావరి తీరంలో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మాణం పైపులైను ఏర్పాటు, పార్కింగ్ స్థలాల వద్ద నీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా టెంట్ సిటీ ఏర్పాటు చేయనున్నందున వివిధ పరిశ్రమల టెంట్ సిటీ ఏర్పాటు కు స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు, కరెంట్ పోల్స్ మార్చుట, ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపి ఓ నారాయణరావు, సిపిఓ బాబా రావు, డిపో మేనేజర్ ఇందు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ మాఫియాను అరికట్టాలి

**అసెంబ్లీ ప్రసంగంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

**ఆర్మూర్, మార్చి 27 (జనంసాక్షి) :**

పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని, రేషన్ మాఫియాను అరికట్టాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.ఉగాది వేడుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఒక్క రూపాయికి అందించే సన్నబియ్యం 40 రూపాయలకు అమ్ముకునే వీలు లేకుండా చేయాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రేషన్ మాఫియా ప్రక్క రాష్ట్రాలకు సప్లయ్ చేస్తూ,కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుందన్నారు. గత కొన్నేళ్లుగా రాజకీయ నాయకుల ప్రమేయంతోనే సాఫీగా సాగుతుందన్నారు. సీనియర్ మంత్రులతో కమిటీ వేసి అక్రమ రేషన్ దందా బియ్యానికి అడ్డుకట్ట వేయాలని,రేషన్ కార్డులు సైతం అర్హులకు మాత్రమే అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

# దేశానికి దిక్సూచి అంబేద్కర్



**నారాయణఖేడ్: మార్చ్ 27 (జనం సాక్షి)**

రాజ్యాంగం కల్పించిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, ఆర్థిక, రాజకీయంగా ఎదిగి తమ వర్గాల అభ్యున్నతికి పాటుపడాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. మనూరు మండలం కమలాపూర్ గ్రామంలో దళిత రాష్ట్ర నేత నల్లా సూపర్యప్రకాష్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, దాత సూర్యప్రకాష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ చూపిన దారిలో నడుస్తూ సమాజాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఇప్పటివరకు 120 అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించాలని, నాన్నగారి ఆశయ సాధన మేరకు అంబేద్కర్ ఎడ్యుకేషన్ బాగ్ లింగంపల్లిలో 2 లక్షల మంది విద్యార్థుల వరకు కార్పొరేట్ విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. దళిత వర్గాల అభివృద్ధిలోకి రావాలంటే పది శాతం ఎక్కువ కష్టపడాలని పిలుపునిచ్చారు. విజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా మాత్రమే సమాజంలో మంచి గౌరవం దక్కుతుందన్నారు. నారాయణఖేడ్ ఎమెల్యే డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిందని అన్నారు. అందరూ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని ఎదగాలని అన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు సాధించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. పేదలకు సబ్సిడీపై ఇచ్చే బియ్యం నేడు దళారీలు కొనుగోలు చేసి మిల్లర్లు కొందరు లాభపడుతున్నారని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిమ్న కులంలో జన్మించి ఎన్నో కష్టాలు నేదుర్కొని, స్వయంకృషితో అత్యున్నత పదవులను అందించిన మహా పురుషుడు, మహా మనిషి, పట్టుదల, కార్యదీక్ష ఆయన ముఖ్య లక్ష్యం అన్నారు. దళిత జాతి సముద్ధరణకు దీక్ష వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో విజయాలు సాధించారన్నారు. పేదల పాలిట ఆశ జ్యోతి, అభగ్యుల పాలిట భవిష్యత్తు కాంతి, అసమానాలతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితంలో వెలుగుల ఎక్కువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క, కుల మత వర్గ వైశ్యములు లేని జాతి కోసం హర్నిశలు శ్రమించిన దర్శనీకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రతి దళితుని పుస్తకంలో హాయ్ నో అక్షరం అని, భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్ల మంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలన దక్షుడు అంతర్జాతీయ స్థాయిలో భరత కీర్తి పథకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్ అన్నారు. సమావేశంలో దళితర రాష్ట్ర నాయకులు నల్లా సూర్యప్రకాష్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్ షెట్కార్, జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మశ్చేందర్, రాష్ట్ర ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ మారుతి, నాయకులు దిగంబర్ కాంబ్లె, ప్రకాష్ రాథోడ్, రమేష్ చౌహాన్, రవీందర్‌నాయక్, డిఎస్పీ వెంకట్‌రెడ్డి ఆయా దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ సందర్భంగా ఖేడ్ జంట గ్రామమైన మంగల్ పేట్ నుంచి కమలాపూర్ వరకు మూడు కిలోమీటర్ల భారీ ర్యాలీ నిర్వహించారు.



**విద్య, రిజర్వేషన్లతో ఆర్థికంగా ఎదగాలి**

**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంటస్వామి**

**కమలాపుర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

# 2036 ఒలింపిక్స్ కోసం ఆశారాం ఆశ్రమం భూమి



: 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు భారత్ పట్టుదలగా ఉంది. అందుకు వీలుగా స్థలాన్ని కేటాయించేందుకు కేంద్ర క్రీడా శాఖ యోచిస్తోంది. అయితే.. అందుకు రేప్ కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపు ఆశ్రమానికి చెందిన భూమిని తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు జాతీయ మీడియా సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ కథనాలు ప్రచురించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సమీపంలోని సర్దార్ పటేల్ స్పోర్ట్స్ ఎన్ క్లేవ్, ఒలింపిక్ విలేజ్తో పాటు ఇతర మైదానాలు, క్రీడాకారుల సౌకర్యాల కోసం స్థలం కేటాయించేందుకు క్రీడా శాఖ ప్రణాళిక లు చేస్తోంది. అందుకోసం ఆశారాం బాపు ఆశ్రమం, భారతీయ సేవాసమా జం, సదాశివ ప్రజ్ఞామండల్ ఆశ్రమాలను వేరే చోటుకు తరలించే అవకాశం ఉంది. అహ్మదాబాద్ మున్సిపల్ కమిషనర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ సూచనలతో యంత్రాంగం ఏర్పాట్లు చేయనుంది.

అహ్మదాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సాయంతో అంతర్జాతీయ కన్సల్టెంట్ ఒలింపిక్ క్రీడల ఏర్పాట్లకు సంబంధించి మాస్టర్ ప్లాన్ చేయనుంది. మైదానాలు, ఇతర సౌకర్యాల కోసం దాదాపు 650 ఎకరాల భూమిని సేకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం. స్టేడియం సమీపంలోని శివనగర్, వంజారావాస్ వంటి నివాస ప్రాంతాలను కూడా క్రీడల కోసం సేకరించనుంది. కలెక్టర్ కార్యాలయం భూసేకరణ బాధ్యతలు స్వీకరించేందుకు సీఎం భూపేంద్ర పటేల్, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ ఆమోదం తెలిపినట్లు కథనాలు వెల్లడించాయి.

*హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లో లఖ్‌నవూ బౌలర్లు సత్తా చాటారు. పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై చక్కగా బౌలింగ్ చేశారు. చక్కటి ప్లానింగ్‌తో బలమైన బ్యాటింగ్ లైనప్‌ను కలిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను కట్టడి చేశారు. 300 పరుగులు కొట్టాలని ప్లాన్ చేసుకున్న హైదరాబాద్‌ను 200 లోపే ఆపేశారు. టాస్ గెలిచిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో సన్‌రైజర్స్ మొదటి బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసింది.*

# హెడ్, అనికేత్ మెరుపులు

## హైదరాబాద్‌కు కళ్లెం వేసిన లఖ్‌నవూ బౌలర్లు..

### ట్రావిస్ హెడ్ 47, అనికిత్ వర్మ 36 రెండో మ్యాచ్‌లోనూ భారీ స్కోర్

*పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ బ్యాటింగ్ అప్పగించాడు. దాంతో, మరోసారి ఉప్పల్ మైదానంలో పరుగుల వరద ఖాయమనుకున్నారు అభిమానులు. కానీ, వాళ్ల అంచనాలు తప్పాయి. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను ఉతికారేసిన హైదరాబాద్ బ్యాటర్లకు లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు కట్టడి చేశారు. పేసర్ ఆదిలోనే శార్దూల్ ఠాకూర్ కమిన్స్ సేనకు పెద్ద షాకిచ్చాడు. తన రెండో ఓవర్.. వరుస బంతుల్లో ఓపెనర్ అభిషేక్ శర్మ(6), సెంచరీ హీరో ఇషాన్ కిషన్(11)లను వెనక్కి పంపాడు.*



భారీ ఛేదనలో లక్నో సూపర్ జెయింట్స్‌కు పెద్ద షాక్. తన తొలి ఓవర్లోనే మహ్మద్ షమీ డేంజరస్ ఎడెన్ మర్క్‌రమ్(1)ను వెనక్కి పంపాడు. మిడాఫ్ దిశగా మర్క్‌రమ్ ఆడిన బంతిని అక్కడే కాచుకొని ఉన్న కమిన్స్ ఒడిసి పట్టుకున్నాడు.

ఐపీఎల్ 2025లో భాగంగా సన్‌రైజర్స్ హైదరా బాద్ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తలపడుతోంది. ఉప్పల్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌ను దిగిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. తొలుత ట్రావిస్ హెడ్ (47 28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలు) దూకుడుగా ఆడగా.. మిడిల్ ఆర్డర్లో వచ్చిన అనికేత్ వర్మ (36, 13 బంతుల్లో) క్రీజులో ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. నితీశ్ రెడ్డి (32, 28 బంతుల్లో), హెన్రిచ్ క్లాసెన్ (26, 17 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) పరుగులు చేశారు. పాట్ కమిన్స్ (18, 4 బంతుల్లో) హ్యాట్రిక్ సిక్సలు బాది ఔటయ్యాడు. అభిషేక్ శర్మ (6), ఇషాన్ కిషన్ (0), అభినవ్ మనోహర్ (0) తీవ్ర నిరాశపర్చారు. లఖ్నవ్వూ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ (4/34) అదరగొట్టాడు. అవేశ్ ఖాన్, దిగ్వేశ్ రాఠీ, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే సన్‌రైజర్స్‌కు వరుస షాక్లలు తగిలాయి. తొలి రెండు ఓవర్లలో 15 పరుగులు వచ్చాయి. ఇన్నింగ్స్ మూడో ఓవర్ వేసిన శార్దూల్ ఠాకూర్ వరుస బంతుల్లో రెండు వికెట్లు పడగొట్టి సన్‌రైజర్స్‌ను గట్టిదెబ్బ కొట్టాడు. అభిషేక్ శర్మ పూరన్కు క్యాచ్ ఇవ్వగా.. గత మ్యాచ్ సెంచరీ హీరో ఇషాన్ కిషన్ ఎదుర్కొన్న తొలి బంతికే పంత్కు క్యాచ్ ఇచ్చి గోల్డెన్ డక్ట్ గా వెను దిరిగాడు. మరోవైపు, ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడాడు. అవేశ్ బౌలింగ్లో రెండు సిక్సు, ఫోర్ బాదాడు. రవి బిష్ణోయ్ వేసిన ఆరో ఓవర్లో పూరన్, బిష్ణోయ్ క్యాచ్‌లు వదిలేయడంతో హెడ్కు రెండు జీవదానాలు లభించాయి. అయితే, వచ్చిన లైఫ్లను అతను సద్వినియోగం చేసుకోలేక పోయా డు. ప్రిన్స్ యాదవ్ బౌలింగ్ భారీ షాట్ ఆడే క్రమంలో హెడ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. బిష్ణోయ్ బౌలింగ్లో అంపైర్ కాల్తో ఎల్బీడబ్ల్యూ నుంచి నితీశ్ తప్పించుకోగా కాసేపటికే బౌలర్స్ ఎండ్లో క్లాసెన్ రనౌట్ అయ్యాడు.

క్లాసెన్ ఔటైన తర్వాత వచ్చిన అనికేత్ ఆరంభం నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. నితీశ్ ఔటైనా మరో ఎండ్ లో అనికేత్ చెలరేగాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాదిన అతను.. దిగ్వేశ్ బౌలింగ్లోనూ వరుసగా మరో రెండు సిక్సు బాది తర్వాతి బంతికే డేవిడ్ మిల్లర్‌కు చిక్కాడు. ఎదుర్కొన్న మూడు బంతులను స్టాండ్లోకి పంపి జోరు మీదున్న కమిన్‌ను అవేశ్ ఖాన్ వెనక్కి పంపాడు. చివరి రెండు ఓవర్లలో సన్‌రైజర్స్ 10 పరుగులే చేయడంతో స్కోరు 190కే పరిమితమైంది.

# ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది

### సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్



ఐపీఎల్ 2025లో భాగంగా మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోంది. సీఎస్కే – ఆర్సీబీ జట్లు హోరాహోరీగా తలపడనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. మ్యాచుకు ముందు కీలక కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీతో తలపడితే ఎలా ఉంటుందో వివరించాడు. జియోస్టార్ స్టార్ నహీ ఫార్‌లో రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందుకు నిజంగా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ముఖ్యంగా ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ పై ఆడేందుకు రెడీగా ఉన్నాను. రజత్ పటీదార్ ను సారథిగా ఎంపిక చేసి ప్రకటించినప్పుడు వెంటనే నేను అతడికి మెసేజ్ చేసి అభినందించాను. మేం గత కొన్నేళ్లుగా మంచి స్నేహితులుగా ఉన్నాం. ఒకరినొకరు బాగా తెలుసు. పైగా ఆర్సీబీ బలమైన జట్లలో ఒకటి." అని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో తలపడటం ఎలా ఉంటుందో వివరించాడు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. "వాళ్లు ప్రతిఏడాది గొప్పగానే చేస్తారు. ఈ ఏడాది కూడా గొప్పగానే ప్రారంభించారు. అయితే ప్రత్యర్థి జట్టులో విరాట్ కోహ్లీ ఉంటే, బరిలోకి దిగి ఆడుతుంటే, అతడితో మరింత తలపడాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. చాలా కాలం నుంచి అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ఆర్సీబీ, దేశం తరఫున నిలకడగా అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది. అందుకే ముంబయి ఇండియన్స్ తర్వాత మేం అత్యంత ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూసే రెండో మ్యాచ్ ఇదే" అని రుతురాజ్ పేర్కొన్నాడు.

# ఆదాయ పంపిణీలో అసమానతలు

- బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?
- ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!



ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహభాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని.. ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శాతనికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి 2024 నుండి 2027 వరకు ఏటా డాలర్లు 230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది ఐసీసీ వార్షిక ఆదాయం డాలర్లు 600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు డాలర్లు67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. ఇఎస్‌పిఎన్ క్రిక్ఇన్ఫో ప్రకారం, డబ్ల్యూసిఏ, ఐసీసీని బీసీసీఐ ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. ఐసీసీ ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీకరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్ట్‌లలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలని డబ్ల్యూసిఏ కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.

## కావ్య మారన్ ఎక్స్‌ప్రెషన్స్



హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రెండు బలమైన జట్లు తలపడుతు న్నాయి. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ జరుగుతోంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ టీమ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచు కుంది. దీంతో హైదరాబాద్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. అయితే ఎప్పటిలా సన్‌రైజర్స్‌కు కళ్లు చెదిరే ఆరంభం దక్కలేదు. శార్దూల్ ఠాకూర్ చెలరేగడంతో హైదరాబాద్ వెంట వెంటనే రెండు వికెట్లు కోల్పోయింది. హైదరాబాద్ టీమ్ ఆడే ప్రతి మ్యాచ్‌కు హాజరయ్యే ఆ జట్టు సీఈవో కావ్య మారన్ ఉప్పల్ స్టేడియంలో సందడి చేస్తోంది. వెంట వెంటనే రెండు వికెట్లు పడడం తో కావ్య దిగులుగా మారిపోయింది. ఏం జరుగుతోందనే ఆందోళన చెందింది. అయితే ఓపెనర్ ట్రావిస్ హెడ్ సిక్సల వర్షం కురిపిస్తుం డడంతో కావ్య మళ్లీ సంతోషంగా మారిపోయి కేరింతలు కొడుతోంది. ఆమెను స్టేడియంలోని బిగ్ స్క్రీన్‌పై చూపిస్తున్నప్పుడు మైదానంలోని ప్రేక్షకులు కూడా కేకలు పెడుతున్నారు.

# గనుల పునరుద్ధరణపై పార్లమెంటులో చర్చ!



**ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి :** గురువారం, ఎంపీ బ్రిజ్‌మోహన్ అగర్వాల్ పార్లమెంటులో గనుల పునరుద్ధరణ అంశాన్ని బలంగా లేవనెత్తారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో బొగ్గు, ఇనుప ఖనిజం, ఇతర ఖనిజాలను తవ్విన తర్వాత నిండకుండానే వందలాది గనులు మిగిలిపోయాయని ఆయన అన్నారు. ఇలాంటి గనులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి చేసే రాష్ట్రం అని, కానీ మైనింగ్ పనులు ముగిసిన తర్వాత గనులను వదిలివేస్తారని బ్రిజ్‌మోహన్ అగర్వాల్ అన్నారు. ఇది పర్యావరణానికి తీవ్రమైన ముప్పును కలిగించడమే కాకుండా, స్థానిక ప్రజలకు మరియు పశువులకు కూడా ప్రాణాంతకం అవుతోంది. ఇటువంటి నిర్లక్ష్యం వల్ల పర్యావరణ అసమతుల్యత, నీటి కాలుష్యం, భూమి కుంగిపోవ డం మరియు ఆరోగ్య సంక్షోభం వంటి సమస్యలు వస్తున్నాయి. ఒక ప్రయాణీకుల బస్సు ఇలాంటి గనిలో పడి 10 మంది మరణించారని ఎంపీ సభలో తెలిపారు. తవ్వకం తర్వాత తెరిచి ఉంచిన గనులను తిరిగి స్వాధీనం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలి, తద్వారా ఈ భూమిని సక్రమంగా ఉపయోగించుకోవచ్చు. బొగ్గు, గనుల మంత్రి ఈ తీవ్రమైన సమస్యను గుర్తించి, త్వరలోనే నిర్దిష్టమైన, ప్రభావవంతమైన చర్యలు తీసుకుంటారని నాకు పూర్తి నమ్మకం ఉందని ఎంపీ అగర్వాల్ అన్నారు.

# వయోధికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం

### టాస్కా సమావేశంలో సింగరేణి విశ్రాంత కార్మికులు



**ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి :** తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా సమావేశంలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఈ రోజు హైద్రాబాద్ ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద గల సూర్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ (టాస్కా)మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టాస్కా రాష్ట్ర అధ్యక్షులు బి.నరసింహ రావు, జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఎన్ చౌదరి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు తోట రంగయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రావు మాట్లాడుతూ వయోధికుల పోషణ, రక్షణ చట్టం–2007 ప్రాధాన్యత గురించి వివరించారు. అలాగే ప్రభుత్వాలు వయోధికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నామని, వయోధికులందరు చైతన్యం చెంది హక్కుల గురించి ప్రశ్నించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ప్రసంగిస్తూ వయోధికులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ఉచిత న్యాయ సలహా విభాగం ఏర్పాటు చేయాలని, నగరంలోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లలో ఉన్న వయోధికుల స్థితి గతుల గురించి సమీక్ష జరపాలని, బస్ షెల్టర్స్ నిర్మించాలని ఆర్.టి.సి అధికారులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తరపున వినతి పత్రం సమర్పించాలని. సింగరేణి రిటైర్డ్ కార్మికులు, ఇతర రంగ పెన్షనర్స్ సమస్యల పట్ల ఉద్యమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సంయుక్త కార్యదర్శి గీస కనకయ్య, కొట్టే మల్లయ్య, ఎం.రాజానర్సు, చుక్కల నర్సయ్య, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాజు, జి.వి.రాజీ రెడ్డి తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



# బంధం.. బరువైతంది


## జీవిత భాగస్వాముల హత్యలకు కారణమౌతున్న వివాహేతర సంబంధాలు

## కట్టుకున్న వారికే కడదేరుస్తున్న వైనం

**ఇక మెదక్ జిల్లా పాపన్నపేట మండలం బాచారం గ్రామంలో భర్తకి సపర్యలు చేయలేక అల్లుడితో కలిసి హత్య చేసింది భార్య. రైతు ఆశయ్య బావి వద్ద కాలు జారీ పడటంతో తుంటి విరిగింది. ఆస్పత్రిలో వైద్యం కోసం డబ్బులు ఖర్చవడంతో పాటు, సపర్యలు చేయాలని భావించిన భార్య అల్లుడి సహాయంతో భర్త పడుకున్నప్పుడు టవల్ తో ఉరి వేసి చంపేసింది. పైగా సాధారణ మరణంలా చిత్రీకరించే ప్రయత్నం చేసి పోలీసులకు అడ్డంగా దొరికిపోయి కటకటాల పాలయ్యారు. భర్త కాలు విరిగి కష్టాల్లో ఉన్నప్పుడు సేవ చేయవల్సిందిపోయి...కట్టుకున్న భర్తను ఏకంగా కాటికి పంపినా ఘటన అందరిని కలిచివేచింది.**

పెళ్లంటే ...రెండు మనసుల, రెండు కుటుంబాల కలయిక.. కలిసి చేసే నూరేళ్ల ప్రయాణం. ఒకరినొకరు అర్థం చేసుకుంటే సంసారం ఒక స్వర్గం, ఎవరి స్వార్థలకు వాళ్లు... వాటిని అతిక్రమిస్తే సంసారం ఒక నరకంగా మారుతుంది. జీవితంలో ఒకరితో ఒకరు ఎక్కువకాలం కల్సి ఉంచేది భార్యభర్తల బంధం. కానీ తాత్కలిక సుఖాలు, అవసరాల కోసం పెట్టుకునే అక్రమ సంబంధాలు, క్షణికావేశంలో చేసే నేరాలు హత్యలను దారి తీస్తున్నాయి. భార్యభర్తలుగా అన్యోన్యంగా ఉండావలసిన వారే ఒకరిఒకరు మరణ శాసనాలు రాసుకుంటున్నారు.

- ప్రియుడితో కలిసి భర్తలపై దాడులు చేయిస్తున్న భార్యలు
- రోజు రోజుకు పెరుగుతున్న ఈ తరహా నేరాలు
- నేరాల ప్రవృత్తితో.. ఇరు కుటుంబాలు చెల్లచెదురు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో వరుస సంఘటనలు



**ఉమ్మడి మెదక్ జిల్లా, జనంసాక్షి :**
ఉమ్మడి మెదక్ జిల్లాలో భర్తలను చంపిన భార్యల సంఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. వరంగల్‌కు చెందిన డాక్టర్ సమంత్ రెడ్డి 2016లో టీచర్‌గా వ్రత్తిలో ఉన్న ఫ్లోరాను వివాహం చేసుకున్నాడు. సుమంత్‌రెడ్డి తన బంధువులకు సంబంధించిన విద్యా సంస్థలను చూసుకోవడానికి 2018 లో సంగారెడ్డికి మకాం మార్చాడు. సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా ఫ్లోరా ఉద్యోగం చేస్తుంటే... సుమంత్ పిహెచ్‌సీలో కాంట్రాక్ట్ మెడికల్ అఫీసర్‌గా చేస్తుండేవాడు. డాక్టర్ అయినా సుమంత్ రెడ్డి పిల్లలు కాకపోవటాని కి థైరాయిడ్ కారణమని.. దాన్ని తగ్గించుకునేందుకు జిమ్‌కు వెళ్లి వ్యాయామం చేయాలని భార్య ఫ్లోరాకు సూచించాడు. దింతో సుమంత్ భార్య ఫ్లోరా సంగారెడ్డి పట్టణంలోని ఓ జిమ్‌లో జాయిన్ అయింది. అక్కడే ఆమెకు శ్యామెల్ జీమ్ ట్రైనర్‌తో పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. ఆ విషయం సుమంత్‌కు తెలిసిపోవడంతో భార్య ఫ్లోరాను మందలించాడు. ఎన్ని సార్లు చెప్పినా ఫ్లోరా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆ తర్వాత భార్యను తీసుకుని వరంగల్‌కు షిఫ్ట్ అయిపోయాడు. తర్వాత డాక్టర్ సుమంత్ కాజీపేటలో క్లినిక్ పెట్టుకున్నాడు. ఫ్లోరా రంగశాయి పేటలో డిగ్రీ లెక్చరర్‌గా పని చేయడం మొదలుపెట్టింది. వరంగల్ కు మకాం మార్చిన కుడా శ్యాముల్ తో సంబంధంను కొనసాగించింది ఫ్లోరా. భర్త లేని సమయంలో శ్యాముల్ ను ఇంటికి పిలిచేది. ఈ విషయం తెలిసి డాక్టర్ సుమంత్ కు ఫ్లోరాకు మధ్య గొడవలు జరిగాయి.

మరోవైపు ప్రియుడు సామెల్‌తో ఆమె మాట్లాడుతూనే ఉంది. భర్త సుమంత్‌ను చంపేసి తమ మధ్య అడ్డుతొలగించుకుంటే కలిసి ఉండవచ్చని ఫ్లోరా, సామెల్ నిర్ణయించుకున్నారు. కట్టుకున్న భార్యనే చంపాలని ఫ్లోరా ప్రియుడు శ్యామెల్ డబ్బులు కుడా సమకూర్చింది. భార్య ఫ్లోరా ,ప్రియుడు కలసి డాక్టర్ సుమంత్ చంపెయ్యాలని ప్లాన్ వేశారు. ఈ మర్డర్‌కు శ్యాముల్ స్నేహితుడు హైదరాబాద్ లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాజ్ కుమార్ సహాయం చేశాడు. మర్డర్ ప్లాన్ భాగంగా వరంగల్ భట్టుపల్లిలో ఫ్రిబవరి 19న సుమంత్ కారు అడ్డగించి అతడిపై ఇనుప రాడ్లతో విచక్షణరహితంగా దాడి చేశారు. సుమంత్ చనిపోయ డని భావించి పరారు అయ్యారు. కానీ తీవ్ర గాయాలపాలైన సుమంత్‌ను హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. తొమ్మది రోజులపాటు చావు బతుకుల మధ్య పోరాడిన సుమంత్ చివరకు మార్చి 1న కన్నుమూశారు. డాక్టర్ పై హత్యయ త్నం కేసు విచారణలో సుమంత్ రెడ్డి హత్య వెనుక అతడి భార్య ఫ్లోరా, అమె ప్రియుడు శ్యాముల్ ఉన్నట్టు పోలీసులు బయటపెట్టడంతో అందరూ షాకయ్యారు.

దింతో డాక్టర్ సుమంత్ హత్య నిందితులు ఫ్లోరా, ప్రియుడు శ్యాముల్, సహకరించిన కానిస్టేబుల్ , అతని స్నేహితుడికి...సుమంత్ రెడ్డి ఇంట్లో ఉన్న బంగారం అమ్ముకునే ప్రయత్నం చేస్తుండగా ఫిబ్రవరి 27వ తేదీన అదుపులోకి తీసుకున్నారు. లేడిలెక్చరర్ పనిచేస్తు ...విధ్యార్థులను మంచి విద్య బుద్దులు, చెప్పవల్సిన ఫ్లోరా.. జిమ్ ట్రైనర్ మీద వ్యామోహంతో, డాక్టర్‌గా సేవలందిస్తున్న భర్త సుమంత్ ను చంపింది.

### దంపతుల సమన్వయం లోపిస్తుంది :

భార్యాభర్తల మధ్య విభేదాలకు మానసిక, భావోద్వేగ, మరియు సామాజిక కారకాలు ప్రభావం చూపుతాయి. భార్యాభర్తలు తన మనసులో భావాలను స్పష్టంగా వ్యక్తీకరించుకోవాలి. భార్యాభర్తల ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన సంబంధాలను కాపాడుకోవడం. సమస్యలను సంయమనంతో, సహనంతో పరిష్కరించుకోవాలి. భార్యాభర్తల మధ్య సమస్యలను అర్థం చేసుకుని, వాటిని పరిష్కరించేందుకు సరైన మార్గాలను అవలంబించాలి.

**డాక్టర్. విజయ్ కుమార్,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, సైకాలజీ, సంగారెడ్డి మెడికల్ కాలేజీ.**

మరోవైపు సిద్దిపేటలో ఓ భార్య ప్రియుడితో కలిసి కట్టుకున్నోడినే కాటికి పంపాలని చూసింది. సిద్దిపేట గుండ్ల చెరువు వద్ద శ్రీధర్ తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. అయితే శ్రీధర్ భార్యతో శ్రవణ్ అనే 21 ఏళ్ల యువకుడు వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇద్దరు కలిసి శ్రీధర్ ని చంపేస్తే కలిసి ఉండొచ్చని భావించి గత నెల 11న రాత్రి నర్సాపూర్ చౌరస్తా వద్ద శ్రీధర్ ని కిడ్నాప్ చేసి చేతులు కాళ్ళు కట్టేసి దాడి చేశారు. రెండో సారి ఫిబ్రవరి 20న శ్రీధర్ పై దాడి చేసి నీ భార్యని వదిలేసి ఎక్కడికైనా వెళ్లిపో లేదంటే బతకవు అంటూ బెదిరించారు. దింతో సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో శ్రవణ్ ని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇలా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనలు కలకలం రేపుతున్నాయి. అక్రమ సంబంధాల మోజులో విచక్షణ కొల్పోయి...బంధాలను మరిచి హత్యలు చేస్తున్నారు.

### సోషల్ మీడియా దాంపత్యంపై చూపుతుంది :



సోషల్ మీడియా ప్రభావం, మారుతున్న పరిస్థితుల కారణంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. గతంలో ఇంట్లో పెద్దలు వుండేవారు, వారు దంపతులను సమన్వయం చేసేవారు. ఇంట్లో సమస్యలను పరిష్కారం చేసేవారు. నేడు ఆ పరిస్థితులు లేవు. భార్య భర్తలు ఒకరికి ఒకరి గౌరవించుకుంటూ, కుటుంబముతో గడపడానికి సమయంను కేటాయించాలి. బిజీలైఫ్ కారణంగా పరస్పర అవగాహన లేకుండా పోతుంది,మనస్పర్థలు వస్తున్నా యి. ప్రతి సమస్యకు పరిష్కారము ఉంటుంది. కూర్చుని మాట్లాడుకోవాలి. ఆవేశం తీసుకొనే నిర్ణయాల కారణంగా ఇరు కుటుంబాలు, పిల్లల జీవితాలు నష్టపోతున్నారు. నేరం చేసి తప్పించు కోలేరు.

**సత్తయ్య గౌడ్, సంగారెడ్డి డిఎస్పీ**

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
28 మార్చి 2025

## చదువుతోనే సంస్కారం, సమాజంలో గుర్తింపు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : చదువుతోనే సంస్కారం వస్తుందని, సమాజంలో గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం రవీంద్ర భారతిలో జరిగిన " నిత్య " స్కూల్ వార్షికోత్సవ సభలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఎంతో విలువైందని, విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చని అన్నారు. డబ్బు కన్నా విద్య ముఖ్యం అని, అందుకే విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆయన సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. అనంతరం క్రీడల్లో విజేతులైన చిన్నారులకు ఆయన బహుమతులు అందజేశారు. నిత్య స్కూల్ యజమాని భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం

- ఉగాది రోజు రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం
- రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడి



హుజూర్ నగర్, మార్చి 27 (జనంసాక్షి): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తారీఖున ఉగాది పండగ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవం కానున్న ఉచిత సన్న బియ్యం పథకం కార్యక్రమానికి ఏర్పాట్ల సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం హుజూర్ నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉగాది పండుగ రోజు హుజూర్ నగర్ లో జరగబోయే భారీ బహిరంగ సభను హుజూర్ నగర్, కోదాడ రెండు నియోజకవర్గాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నదని అన్నారు. ఉగాది పండుగ రోజు నుంచి ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గతంలో హుజూర్ నగర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని, ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో పండిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. అదనపు రేషన్ కార్డులు ఏప్రిల్ నుంచి మొదలు పెడుతున్నం. ఉగాది రోజు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభిస్తున్నమన్నారు. రామస్వామి గుట్ట దారిలో ఉన్న సభకు రాజీవ్ ప్రాంగణమని నామకరణం చేశాం. ఉగాది రోజున సాయంత్రం ముఖ్యమంత్రి తో హెలికాప్టర్లో హుజూర్నగర్ పరిధిలోని రామస్వామి గుట్ట దగ్గరకు వచ్చి గుట్ట వద్ద ఉన్న 2100 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు పరిశీలిస్తారు. అనంతరం హెలికాప్టర్ లో రాజీవ్ ప్రాంగణానికి చేరుకుంటారు. మాకు వేరే కుటుంబం లేదు మీరే మా కుటుంబం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉగాది రోజున ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, రాష్ట్ర ఐఎన్టియుసి నాయకులు యరగాని నాగన్న గౌడ్, హుజూర్నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, అజీజ్ పాషా, గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై కదిలిన యంత్రాంగం

- ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు



హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : ప్రభుత్వ భూముల కబ్జా జరుగుతున్నట్టు వస్తున్న ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయి పరిశీలన గురువారం చేపట్టారు. మాదాపూర్లోని గుట్టల బేగంపేట, ఫిలింనగర్ బస్తీ విష్పర్ వ్యాలీ చేరువగా వున్న చెరువు, శంషాబాద్ మండలంలోని తొండపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం గాజులరమరం గ్రామం లో ప్రభుత్వ భూములను కమిషనర్ పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్ చెప్పారు. రహదారులకు ఆటంకం లేకుండా చుట్టూ ఫెన్సింగ్ వేయడం, ప్రహరీలు నిర్మించి కాపాడుతామన్నారు. ప్రభుత్వ భూముల కు సంబంధించి త్వరితగతిన సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. భూమి తనది అని పేర్కొంటే సంబంధిత పేపర్లు చూపించాలని సూచించారు. రెవెన్యూ అధికారులతో కలసి. సర్వే చేసి భూముల వివరాలను తెలుసుకోవడమే కాకుండా ఎవరైనా ఆక్రమణలో వుంటే వాళ్ళను ఖాళీ చేయించాలన్నారు. ఉప్పల్ నల్లచెరువునాభివృద్ధి పనులను పరిశీలించారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగరంలోని దివ్యానగర్ లె ఔట్ ను కమిషనర్ సందర్శించారు. ఈ లేఅవుట్ తో పాటు ఏకశిల నగర్ లె ఔట్ లలో పార్కులను, ప్రజావసరాల కు ఉద్దేశించిన స్థలాల కబ్జపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు.

## నిశ్చితార్థం అయ్యాక బట్టతల ఉందని పెళ్లికి నిరాకరణ

- మనస్తాపంతో యువకుడి బలవన్మరణం

హైదరాబాద్, మార్చి27 (జనంసాక్షి) : నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లికి యువతి నిరాకరించడంతో యువకుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఈ విషాదకర ఘటన హైదరాబాద్లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్కు చెందిన ప్రకాష్మాల్ దంపతులకు ఇద్దరు కుమారులు.. వీరిలో చిన్న కుమారుడు పురోహిత్ కిషోర్ ఎంబీబీఎస్ డాక్టర్గా అల్వాల్ బస్తీ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలోనే.. కిషోర్కు కొన్నిరోజుల కిందట ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది. అంతా బాగానే ఉందనుకున్న క్రమంలోనే.. కిషోర్ కు బట్టతల ఉండడం, ఇతర కారణాల వల్ల ఆ అమ్మాయి అతనితో పెళ్లికి నిరాకరించింది.. దీంతో నిశ్చితార్థం అర్థాంతరంగా రద్దయింది. ఆ తర్వాత కిషోర్ కు వివాహం చేసేందుకు కుటుంబసభ్యులు సంబంధాలను చూస్తున్నా కుదరడం లేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కిషోర్ బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఇంట్లో నుంచి బటయకు వెళ్లాడు.. ఆ తర్వాత బొల్లారం వెళ్లి అక్కడ రైల్వేస్టేషన్ వద్ద వాహనాన్ని ఉంచాడు.. అనంతరం సమీపంలోని క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ ప్రాంతానికి చేరుకున్న కిషోర్.. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్కు వస్తున్న హుజూర్సాహిబ్ నాందేడ్ ఎక్స్ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. గుర్తించిన రైలు లోకో పైలెట్.. జీఆర్పీ పోలీసులకు సమాచారాన్ని అందించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. కిషోర్ మృతితో కుటుంబంలో విషాదఛాయులు అలుముకున్నాయి.

## రాష్ట్రంలో లోపించిన శాంతిభద్రతలు

- పాడికౌశిక్రెడ్డి

హైదరాబాద్, మార్చి27 (జనంసాక్షి) : రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఎప్పుడు ఎక్కడ ఏదోఒకటి జరుగుతుందని వీటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తనపై కోపం ఉంటే తన నియోజకవర్గ రైతులను వేధించొద్దన్నాని సూచించారు.

## గోదావరితీరంలో 'ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలి' ఏర్పాటు చేయాలి

- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కోరిన పిట్టల రవీందర్



హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) : కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి శ్రీరామ్ సాగర్ వరకు సుమారు 175 కిలోమీటర్ల పొడవునా విస్తరించుకున్న గోదావరి నదిపై ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మెన్ పిట్టల రవీందర్ కోరారు. నది గర్భంలో నిల్వ ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం హైదరాబాద్ సోమాజీగూడాలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. మత్స్య అభివృద్ధి మండలి ఏర్పాటు ఫలితంగా గోదావరినదికి ఇరువైపుల విస్తరించుకున్న చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, పెద్దపెల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పుడున్న వేలాదిమంది మత్స్యకారులతోపాటుగా అదనంగా సమారు మరో 35 వేలమందికి కొత్తగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని పిట్టల రవీందర్ ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నది పరీవాహక ప్రాంతంలోని నీటి వనరులను వినియోగించుకోవడం కోసం నిర్మించిన నీటిపారుదల ప్రాజెక్టుల నిలువ నీటిని ఉపయోగించుకొని ఒక ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలిగా తీర్చిదిద్దడం దేశంలోనే ఒక వినూత్నమైన తొలి ప్రయత్నంగా ఆయన తెలిపారు. గోదావరి నది గర్భంలోని నిలవనీటిని ఉపయోగించుకోవడానికి ప్రతిపాదిస్తున్న "ఫిషరీస్ కారిడార్" ఏర్పాటు ఫలితంగా వేలాదిమంది మత్స్యకారులకు అదనంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వేలకోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ చేపలను స్థానికంగానే శుద్ధి చేసే ఫిష్ ప్రాసెసింగ్ మరియు వాల్యూ ఆడిషన్ పద్ధతులను అనుసరించడం ద్వారా ఇక్కడి చేపల ఉత్పత్తులను విదేశాలకు సైతం ఎగుమతి చేసేందుకు అవకాశం కలుగుతుందని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ పిట్టల రవీందర్ వివరించారు. సింగరేణి బొగ్గు గనుల సంస్థ నిర్వహించి, పూర్తిస్థాయి బొగ్గు నిల్వలను వెలికి తీసిన అనంతరం వదిలేసిన ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో చేపలను పెంచేందుకు వీలున్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు గడ్డం వివేక్ వెంకటస్వామికి వివరించారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి తదితర కోల్ బెల్ట్ ప్రాంతాలలో అక్కడి కోల్ ఇండియా సంస్థ నిర్వహించిన ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో చేపలను పెంచే ప్రయత్నాలు అద్భుత ఫలితాలను సాధిస్తున్నాయని, అక్కడ నిర్వహించిన ప్రయోగాలు విజయవంతమయ్యాయని, అదే పద్ధతిలో సింగరేణి సంస్థ వదిలేసిన ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులను కూడా చేపలను పెంచేందుకు ఉపయోగించుకునే దిశలో రాష్ట్రప్రభుత్వం చొరవ చూపాలని ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగువిధంగా చర్యలు తీసుకునేలా తాను ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి రవీందర్ కు హామీ ఇచ్చారు.

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

- వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం

నల్గొండ, మార్చి 27 (జనంసాక్షి) : నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యా శాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదో తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్స్టేసన్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్పై నకిరేకల్ మున్సి పల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్పై నకిరేకల్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్పై నకిరేకల్ పోలీస్స్టేషన్లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

## ఆదిలాబాద్కలెక్టర్ పని తీరు భేష్



- ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) : ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పనితీరు భేష్ అని కలెక్టర్ పని తీరును తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య మెచ్చుకున్నారు. గురువారం జిల్లకు చేరుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా, ఏఎస్పీ కాజల్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ , డీఎస్పీ జీవన్ రెడ్డి, డీ ఎఫ్ ఓ భాజీ రావ్ పాటిల్ పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బక్కి వెంకటయ్య, సభ్యులు, ల్యాండ్ సర్వీస్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక నిధి అట్రాసిటీ, ఆర్వోఆర్పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా వినూత్నమైన రీతిలో అభివృద్ధి పథం లో జిల్లాను ముందుకు తీసుకు వెళ్తున్న జిల్లా కలెక్టర్ పనితీరును మెచ్చుకుని కలెక్టర్ ను అభినందించారు. ల్యాండ్ సర్వీస్, అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించి, ఆయా శాఖలలో ఎస్సీ, ఎస్టీ కేసులు వివరాలు, శాఖలలో ఖాళీల వివరాలు, తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుడిహత్నూర్ మండలంలో జరిగిన సంఘటన చాలా భాదాకరమని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శాఖల వారిగా కమిషన్ చైర్మన్ కు పీపీటీ ద్వారా వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎసి, ఎస్టీ కమిషన్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆదిలాబాద్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు ఆదిలాబాద్ ఆర్వోఆర్పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు ఆర్వోఆర్ సమస్యల గురించి దిశానిర్దేశం చేసారు. పలు సమస్యల అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి శ్యామల దేవి, జిల్లా సహకార అధికారి బి. మోహన్, ఆదిలాబాద్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు, బ్యాంకు, వివిధ సహకార సంఘాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎంకు గిరిజన ఎమ్మెల్యేల కృతజ్ఞతలు

గోర్ బోలి' భాష- రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్ లో చేర్చాలని శాసనసభలో తీర్మానం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజన ఎమ్మెల్యేలు బాలునాయక్, రాంచంద్రు నాయక్, రాందాస్ నాయక్

- హైదరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) :



## కంకులతో ఇల్లు.. కనులకు విందుగా..



చెన్నారావుపేట, మార్చి27(జనంసాక్షి): మొక్కజొన్న పంట చేనులో కంకులతో ఇల్లు నిర్మాణం చేపట్టారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన పున్నం నరసయ్య అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంట చేనులో ఒక విత్తన కంపెనీ వారు ప్రచారం కోసం మొక్కజొన్న కంకులతో ఇల్లును ఏర్పాటు చేశారు. చుట్టూ కాంపౌండ్ వాల్ కూడా కంకులతోనే తిప్పారు. మొక్క జొన్న కంకులతో ఏర్పాటుచేసిన ఇంటిని చూసి రోడ్డు వెంట వెళ్లేవారు ఆసక్తిగా తిలకిస్తున్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370